APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | గురువారం | 04 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 264 | పేజీలు : 12 | వెల : 5/-



భారత్‌కు చేరిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టం

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# పాదయాత్ర చేస్తా..



- వచ్చే ఏడాది చేస్తానని బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ ప్రకటన
- కడుపులో కత్తులు పెట్టుకుని నవ్వుతూ మాట్లాడలేనని స్పష్టం
- తెలంగాణ అప్పులపై చర్చకు సిద్ధమేనని గట్టిగా సవాల్
- మీట్ ద ప్రెస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నీలగిరివార్త :**

వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు ఆయన సమాధానమిచ్చారు. పాదయాత్ర మొదలయ్యేలోపు ఫిట్ అవ్వాలని చూస్తున్నానని చమత్కరించారు. వచ్చే ఏడాది పాదయాత్ర ఎప్పుడు అనేది పార్టీ నిర్ణయిస్తుందని కేటీఆర్ తెలిపారు. 2027లో కచ్చితంగా పాదయాత్ర ఉంటుందని పునరుద్ఘాటించారు. ఎక్కడి నుంచి ఎక్కడికి, ఏ టైమ్‌లో పాదయాత్ర చేయాలనే దానిపై పార్టీలో పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. కడుపులో కత్తులు పెట్టుకుని.. పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అందుకే తనకు అహంకారమని అంటారేమో అని తెలిపారు. మీకు అహంకారమని అంతా అనుకుంటారని ఇంటర్వ్యూల్లో చెప్పారు కదా.. దాని గురించి ఎప్పుడైనా ఆలోచిస్తారా అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు కేటీఆర్ ఈ మేరకు స్పందించారు. నాకు అహంకారమని అంతా ఎందుకు అనుకుంటారని కచ్చితంగా ఆలోచిస్తుంటానని కేటీఆర్ తెలిపారు. అయితే కొంతమందికి కొన్ని కొన్ని మ్యాన్యుఫ్యాక్షరింగ్ డిఫెక్ట్ ఉంటాయని అన్నారు. అలాగే తనకు బాడీ లాంగ్వేజ్ సమస్య ఉందని తెలిపారు. అందుకే నవ్వుతూ మాట్లాడమని మిత్రులు చెబుతుంటారని.. కానీ అలా లేని నవ్వు తెచ్చుకుని నాకు మాట్లాడటం రాదని చెప్పారు. తెలంగాణ వాడిని కదా.. కడపులో కత్తులు, పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్థిక విప్లవాన్ని తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధిలో నంబర్‌వన్‌గా ఎదిగిందని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగలేదని స్పష్టం చేశారు. అమలు కాని హామీలతో

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు



- రాష్ట్ర ఏర్పాటుతో 11 రోజులు అన్నం తినలేదన్నావ్
- మా ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా..బిర్యానీ పెడతా
- మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకుంటామా
- పవన్ కళ్యాణ్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

2 లో..

# మోదీ ఒక్కరే!


- అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన గుర్తింపు
- జవహర్‌లాల్ నెహ్రూ రికార్డుకు మోడీ బ్రేక్
- 4,398 రోజులు పీఎంగా పని చేసిన చాచాజీ
- ఈ నెల 10వ తేదీతో చెరిగిపోనున్న రికార్డు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. ఈ నెల 10న ఇండియాకు అత్యధిక కాలం పని చేసిన ప్రధానిగా నిలవబోతున్నారు. అది కూడా ఎన్నికల్లో గెలిచి, అత్యధిక రోజులు ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూను దాటేయబోతున్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ మే 13, 1952న పదవీ బాధ్యతలు చేపట్టారు. మే 27,

మిగతా 2వ పేజీలో..



## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు

సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ

2 లో..

## ప్రిన్స్‌టన్ విద్యా సంస్థలకు సుప్రీం మొట్టికాయలు

అమెరికా యూనివర్సిటీ పేరు వాడడంపై ఆంక్షలు

# విద్యుత్ డిస్కమ్ మూడు ముక్కలు


- ఆదాయ డిస్కమ్‌లను ప్రైవేట్‌కు అప్పగించే కుట్ర
- బిఆర్ఎస్ సమావేశంలో మాజీమంత్రి వేముల ఆరోపణలు



**నిజామాబాద్, నీలగిరివార్త :**

విద్యుత్ డిస్కమ్‌ను మూడు ముక్కలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెస్తున్న కొత్త విధానం వెనుక వేల కోట్ల కుంభకోణం దాగి ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఫ్యాక్టరీలు, కమర్షియల్, గృహ అవసరాల సంబంధించి ఆదాయం వచ్చే డిస్కమ్‌లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి వేల కోట్లు దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పథకం వేసిందని ఆరోపించారు. ఆదాయం లేని, బిల్లులు రాని రైతు వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ,లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లను కలిపి 'రైతు డిస్కాం'గా మారుస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ నగరంలోని

మిగతా 2వ పేజీలో..



## పని చేస్తున్న పంతుళ్లకు పరీక్షలు!

- ఇన్ సర్వీస్ టీచర్లకు తెలంగాణలో ప్రత్యేక టెట్
- సాధారణ టెట్‌తోపాటు వీరికి సపరేట్
- విద్యాశాఖ నిర్ణయానికి సర్కారు గ్రీన్‌సిగ్నల్

2 లో..



## 5 నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

- ఫస్ట్ లాంగ్వేజీ ఉదయం 9.30 నుంచి 12.50 వరకు
- ఫిజిక్స్, బయాలజీకి విడిగా 11గంటల వరకు పరీక్షలు
- జూన్ 12న ముగియనున్న మొత్తం పరీక్షలు
- షెడ్యూల్ విడుదల చేసిన ఎస్ఎస్‌సీ బోర్డు

2 లో..

# తెలంగాణ అభివృద్ధికి విదేశీ సహకారం!

- తెలంగాణ, తూరంగియా మధ్య కీలక ఒప్పందం
- టెక్నాలజీ తదితర రంగాల్లో పరస్పర సహకారం
- యువతలో నైపుణ్యాలను తీర్చి దిద్దాలన్న సిఎం రేవంత్
- ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా హైదరాబాద్
- దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలేతో సిఎం భేటీ






**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ, జర్మనీలోని తూరంగియా రాష్ట్రాల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, లైఫ్ సైన్సెస్ రంగాల్లో పరస్పర సహకారం కోసం తెలంగాణ ప్రభుత్వం, థురింగియా రాష్ట్ర ప్రభుత్వం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. జర్మనీ తురింగియా రాష్ట్ర సీఎం మారియో వోయిట్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో బుధవారం ప్రత్యేకంగా సమావేశం కాగా, ఈ భేటీలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని... ముఖ్యంగా ఏఐ ప్రభావంతో సంప్రదాయ ఉద్యోగాల స్థానంలో కొత్త అవకాశాలు వస్తున్నాయని అన్నారు. జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు అవసరమైన నైపుణ్యాలతో తెలంగాణ యువతను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం యంగ్ ఇండియా

మిగతా 2వ పేజీలో..

# కర్నాటక సిఎంగా డికె ప్రమాణం

- డిప్యూటీ సీఎంగా జి.పరమేశ్వర్
- మొత్తం 13 మంది మంత్రుల ప్రమాణం
- సిద్దరామయ్య, ఖర్గే తనయులకు కేబినేట్‌లో చోటు
- హాజరైన రాహుల్, ఖర్గే, వేణుగోపాల్, రేవంత్ రెడ్డి



**బెంగళూరు, నీలగిరివార్త డెస్క్:**

కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.లోక్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోంమంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. రాజ్యాంగం మినీబుక్‌ను చేతబట్టి డీకే ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు వేదికపై నుంచి ప్రజలకు సాష్టాంగ నమస్కారం చేశారు. తన సీనియర్ అయిన

మిగతా 2వ పేజీలో..

# ధరల రెక్కలు విచ్చుకోనున్న భూములు

- తెలంగాణలో భూముల విలువల్లో సవరణ
- జూన్ 5నుంచి అమల్లోకి రానున్న ఆదేశాలు
- మార్కెట్ రేట్ల మేరకు సవరణలు చేశామన్న పొంగులేటి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ ప్రభుత్వం భూములు, ప్లాట్లు, ప్లాట్ల మార్కెట్ విలువల సవరణకు ఆమోదం తెలిపింది. కొత్త మార్కెట్ విలువలు ఈ నెల 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. క్షేత్రస్థాయి అధ్యయనం, మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్ల ధోరణి, డిమాండ్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్రంలోని 144 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో భూముల మార్కెట్

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

- 21మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు
- ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

2 లో..



## 90కి ఎక్కువ, పావుశేరు పైన!

- తెలంగాణలో మినీ మద్యం బాటిళ్లు!
- అందుబాటులోకి 150, 200 ఎంఎల్
- మద్యం ఆదాయంపై సర్కారు ప్రత్యేక దృష్టి


2 లో..

# ఆరోగ్యంగా ఉంటే అదే పెద్ద సంపద

- సంపూర్ణ ఆరోగ్యం ఉన్నవారే నిజమైన ధనవంతులు
- యోగా, ధ్యానం చేస్తే అనారోగ్యం దరిచేరదు
- 21న కృష్ణా తీరంలో యోగా ప్రదర్శనలు
- ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడి

**గుంటూరు, నీలగిరివార్త :**

ఎంత సంపద ఉన్నా.. ఆరోగ్యం అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సంపూర్ణ ఆరోగ్యం ఉన్నవారే నిజమైన ధనవంతులని పేర్కొన్నారు. బుధవారం గుంటూరు జిల్లాలోని తక్కెళ్లపాడులో సీఎం చంద్రబాబు పర్యటించారు. లలిత ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. వేల కోట్లు, పదవులు ఉన్నా ఆరోగ్యం లేకపోతే లాభం లేదని చెప్పుకొచ్చారు. లలిత ఆస్పత్రి.. ల్యాండ్‌మార్క్ ఇన్‌స్టిట్యూట్‌గా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ హాస్పిటల్లోని స్కానర్ సౌత్ ఇండియాలోనే లేదని చెప్పుకొచ్చారు. లలిత ఆస్పత్రి 600 పడకల సామర్థ్యంతో 900 మంది సిబ్బందితో ప్రారంభమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. 32 విభాగాలకు వైద్యసేవలు అందించే ఏకైక కేంద్రం ఇదని వివరించారు. ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత ఉంటేనే.. ఏ వ్యవస్థ అయినా



మిగతా 2వ పేజీలో..

# ఫోన్ ట్యాపింగ్‌లో మరో పరిణామం

- మాజీ అడిషనల్ ఎస్పీ భుజంగరావు అరెస్ట్
- భుంజగరావు ఇంట్లో ఎసిబి సోదాలు
- ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తింపు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

నగరంలో ఏసీబీ అధికారుల సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఇంట్లో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 15 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు. భుజంగరావు బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయి. సూర్యాపేటలోనూ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో

మిగతా 2వ పేజీలో..

# రష్యా నుంచి ఎస్-400 సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టం

**భారత్‌కు చేరుకున్నట్లు రక్షణరంగం వెల్లడి**

**న్యూఢిల్లీ, :** రష్యా నుంచి ఎస్-400 సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టం నాల్గవ స్క్వాడ్రన్ భారత్‌కు చేరుకుంది. దీంతో భారత గగనతల రక్షణ మరింత బలోపేతం కానుంది. ఎస్-400 సుదర్శన్ సుదీర్ఘ శ్రేణి ఎయిర్‌డిఫెన్స్ సిస్టం రష్యా నుంచి నౌకలో భారత్‌కు వచ్చినట్టు రక్షణ శాఖ వర్గాలు బుధవారం తెలిపాయి. త్వరలోనే ఆపరేషన్ ఏరియాలో దీనిని మోహరించనున్నట్టు వెల్లడించాయి. భారత్ 2018లో రూ.35,000 కోట్లతో 5 స్క్వాడ్రన్ల కొనుగోలుకు రష్యాతో ఒప్పందం చేసుకుంది. ఇందులో 3 స్క్వాడ్రన్లను రెండేళ్ల క్రితమే భారత్ అందుకుంది. నాల్గవది తాజాగా భారత్ చేరుకుంది. మరి కొద్ది నెలల్లోనే 5వ స్క్వాడ్రన్ కూడా భారత్‌కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

# జూబ్లీ వద్ద ప్రయాణికులపైకి బస్సు

**బస్సు చక్రాల కింద ఇరుక్కున్న యువకుడు**

**క్రేన్ సాయంతో యువకుడికి విముక్తి..**

**హైదరాబాద్, నీలగిరివార్త :** సికింద్రాబాద్ జూబ్లీహిల్స్ బస్టాప్ సమీపంలో బుధవారం ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. జేబీఎస్ నుంచి కార్ఖానా వైపు వెళ్తున్న బస్సు అదుపు తప్పి ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో రోడ్డుపై వెళ్తున్న శివ అనే ద్విచక్ర వాహనదారుడిని బలంగా ఢీకొట్టింది. యువకుడు తన బైక్‌తో సహా బస్సు ముందు చక్రాల కింద ఇరుక్కుపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి యువకుడిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించారు. బస్సును జరపడం సాధ్యం కాలేదు. సమాచారం అందుకున్న మారేడుపల్లి ట్రాఫిక్ పోలీసులు వెంటనే క్రేన్‌ను రప్పించి, బస్సును పక్కకు జరిపి, యువకుడిని బయటికి తీశారు. అనంతరం అతన్ని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రిన్స్‌టన్ విద్యా సంస్థలకు సుప్రీం మొట్టికాయలు

**అమెరికా యూనివర్సిటీ పేరు వాడడంపై ఆంక్షలు**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** అమెరికాలో ఉన్న ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ పేరు వాడుతుండటంపై తెలంగాణలోని ప్రిన్స్‌టన్ విద్యాసంస్థలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ యూనివర్సిటీకి తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ బోర్డులు పెట్టాలని తెలంగాణ కాలేజీని ఆదేశించింది. జూన్ 12లోగా ప్రముఖ దినపత్రికల్లో కనీసం పావు పేజీ ప్రకటనలు ఇవ్వాలని కాలేజీ యాజమాన్యాన్ని ఆదేశించింది .అమెరికా యూనివర్సిటీ విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు రాజ్యాంగ రక్షణ లేదు

**సుప్రీకోర్టు ధర్మాసనం స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** ఆన్‌లైన్ బెట్టింగ్ అనేది నైపుణ్యానికి సంబంధించిన ఆట అయినప్పటికీ దానికి రాజ్యాంగ రక్షణ ఉండబోదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. వివిధ క్రీడలపై ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక చేసిన చట్టాల రాజ్యాంగబద్ధతను సమర్థించింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ అంశాలపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉందని జస్టిస్ పార్థివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పుతో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది.

# 5 నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

**హైదరాబాద్, నీలగిరివార్త :** టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. అందులో భాగంగా సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుంచి జూన్ 12 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలకు 31 వేల 542 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొత్తం 93 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు జరుగుతాయి. ఫస్ట్ లాంగ్వేజ్, సైన్స్ సబ్జెక్టులకు టైమింగ్స్ వేరే ఉన్నాయి. ఫస్ట్ లాంగ్వేజ్ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు ఉంటుంది. సైన్స్ ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ గా రెండు పేపర్లు ఉండటంతో.. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు ఉంటుంది. ఫిజిక్స్, బయాలజీ ఒక్కో పేపర్ ఒక్కో రోజు ఉంటుంది. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను విడుదల చేశారు. డిపార్ట్ మెంట్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాల్సిందిగా డైరెక్టర్ తెలిపారు. లేదంటే స్కూల్ హెడ్ మాస్టర్ నుంచి కూడా హాల్ టికెట్లు పొందవచ్చునని తెలిపారు.

# ఇన్‌సర్వీస్ టీచర్లకు ప్రత్యేక టెట్

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో సర్వీస్‌లో ఉన్న టీచర్లకు గుడ్ న్యూస్! ఇకపై ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏటా రెండు సాధారణ టెట్‌లకు అదనంగా మరో రెండు ప్రత్యేక టెట్‌లు నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్యేక టెట్‌ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సూచించారు. గతేడాది సాధారణ టెట్‌లో భాగంగానే ఇన్‌సర్వీస్ టీచర్లకూ ఈ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు ఏడాదికి రెండుసార్లు ప్రత్యేక టెట్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించడంపై టీఎస్ యూటీఎఫ్ హర్షం వ్యక్తం చేసింది.

# చీలిక దిశగా తృణమూల్ కాంగ్రెస్

**కోల్‌కతా, నీలగిరివార్త డెస్క్ :** అంతర్గత విభేదాలతో టీఎంసీ పార్టీ సతమతమవుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తృణమూల్ కాంగ్రెస్ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ పేర్కొన్నారు. అసెంబ్లీలో పార్టీకి మొత్తం 80 మంది శాసనసభ్యులు ఉండగా.. వారిలో మూడింట రెండొంతుల కంటే ఎక్కువమంది మద్దతు తమకు ఉందని పేర్కొంటూ స్పీకర్‌కు లేఖ సమర్పించారు. టీఎంసీ తిరుగుబాటు వర్గం ఆయనను కొత్త ప్రతిపక్ష నేతగా ప్రతిపాదిస్తు న్నట్లు తెలుస్తోంది. టీఎంసీ పార్టీని చీల్చి, గుర్తును కూడా సొంతం చేసుకునేందుకు దాదాపు 50 మందికి పైగా ఎమ్మెల్యేలు ప్రయత్నిస్తున్నట్లు స్వయంగా తృణమూల్ అధికార ప్రతినిధి రిజుదత్తా పేర్కొన్న అనంతరం ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం.. అనర్హత వేటు పడకుండా ఉండేందుకు చీలిక వర్గానికి మూడింట రెండొంతుల శాసనసభ్యుల మద్దతు అవసరం.

# తెలంగాణ ఏర్పాటుపై ఎందుకీ అక్కసు

- రాష్ట్ర ఏర్పాటుతో 11 రోజులు అన్నం తినలేదన్నావ్
- మా ఇంటికి వస్తే సోదరుడిగా ఆదరిస్తా..బిర్యానీ పెడతా
- మా సచివాలయంలో వేలు పెడతానంటే ఊరుకుంటామా
- పవన్ కళ్యాణ్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**




తెలంగాణ కచ్చితంగా ఇక్కడి భూమి పుత్రుల జాగీరే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్‌ను గౌరవిస్తామని.. సోదరుడిగా ఇంటికి వస్తే.. హైదరాబాద్ బిర్యానీ పెడతామన్నారు. అంతే కానీ.. తమ సచివాలయంలో కూర్చుంటామంటే కుదరదన్నారు. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో జనసేన కొత్తగా చేసేదేముందని కేటీఆర్ అన్నారు. దేశభక్తి గురించి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. 2023 ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా జనసేన పోటీ చేసిందని గుర్తుచేశారు. 2018లో చంద్రబాబు కూడా పోటీ చేశారని తెలిపారు. 'పవన్.. తెలంగాణలో పోటీ చేయండి.. ఎవరు వద్దంటున్నారు. ఇక్కడకు వచ్చి అనాయాసంగా మాట్లాడటం సరికాదు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కదం తొక్కిన నేల ఇది. ఆవిర్భావ దినోత్సవం రోజు విభజన తీరు సరిగా లేదని అంటున్నారు. తెలంగాణపై ఉల్టాపల్టా మాటలెందుకు? తెలంగాణ ఏర్పడినప్పుడు 11 రోజులు అన్నం తినలేదని చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం రోజు పవన్ సభ పెడతానంటే ఎలా. పవన్ మీటింగ్‌ను అడ్డుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వం' అని తెలిపారు. తెలంగాణకు దిక్సూచి కేసీఆర్ అని.. వేరే ఎవరూ అవసరం లేదన్నారు. 'పవన్ కళ్యాణ్.. మీరు ఇక్కడకి రండి.. మీ కుటుంబాలు, వ్యాపారాలు ఇక్కడే ఉన్నాయి. ప్రాంతాలుగా విడిపోయినా.. ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం. ప్రాంతీయవాదం ఉగ్రవాదంతో సమానమని పవన్ అన్నారు. మద్రాసు నుంచి ఆంధ్ర వేరు పడాలని పొట్టి శ్రీరాములు పోరాడారు. అది కూడా ప్రాంతీయవాదమే అంటారా? మోదీ తన ప్రాంతీయవాదంతో తెలంగాణకు వచ్చిన పరిశ్రమలను తరలించుకుపోతున్నారు. జాతీయవాదం ముసుగులో ఆర్థిక పాంత్రీయవాదం చేయటం సరైందేనా? దీనికి పవన్ కల్యాణ్ సమాధానం చెప్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. వందలమంది బలిదానాల రక్తంతో తడిసిన నేల తెలంగాణ అని మాజీ మంత్రి అన్నారు. ఒకటికి రెండు సార్లు ఆలోచించి పవన్ మాట్లాడాలని హితవు పలికారు. ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా పోటీ చేయొచ్చని తెలిపారు. ఎక్కడైతే పోటీ చేయాలనుకుంటున్నారో ఆ ప్రాంత ప్రజల మనోభావాలు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. పోరాటాలు, త్యాగాలు, బలిదానాలతో తెలంగాణ సాకారమైందని కేటీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్ర, తెలంగాణను కలిపింది కాంగ్రెస్ అని విమర్శించారు. 1969 ఉద్యమంలో 379 మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాలను కర్కశంగా అణిచివేసింది కాంగ్రెస్ అని విరుచుకుపడ్డారు. మలిదశ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలను బలిగొన్నది కాంగ్రెస్సే అని అన్నారు. తెలంగాణ కథలో నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్సే అని.. తప్పని పరిస్థితుల్లో కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పోరాటం, దీక్ష లేకపోతే.. తెలంగాణ వచ్చేది కాదన్నారు. కేసీఆర్ హయాంలో శాంతిభద్రతలు అద్భుతంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలోనూ జరగలేదని మాజీ మంత్రి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. అమలుకాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ చేసిందేంటి అని ప్రశ్నించారు. అప్పులు చేయడంలో రేవంత్ ప్రభుత్వం రికార్డ్ సృష్టిస్తోందని అన్నారు. రెండున్నరేళ్లలో రేవంత్ ప్రభుత్వం రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని తెలిపారు. అప్పులపై ఒక్కో మంత్రి.. ఒక్కో లెక్క చెబుతున్నారన్నారు. కరోనా కంటే కాంగ్రెస్ ప్రమాదమని ప్రజలకు అర్థమైందని కేటీఆర్ పేర్కొన్నారు.

# పాదయాత్ర చేస్తా..

**మొదటిపేజీ తరువాయి..**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలిచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. రెండేళ్లుగా ప్రభుత్వ ఆదాయం పతనమవుతోందని తెలిపారు. కరోనా కంటే డేంజర్ కాంగ్రెస్ పార్టీ అని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూనే ప్రభుత్వ ప్రకటనల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోచేసిన అప్పు రూ.2.8 లక్షలు మాత్రమేనని తెలిపారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ రూ.4లక్షల కోట్ల అప్పులు చేసిందని పేర్కొన్నారు. అప్పులు చేడయంలో రేవంత్ ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని విమర్శించారు. అప్పు చేసి తీసుకొచ్చిన ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు తీరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతున్నది కాకిలెక్కలు అని కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో రూ.29వేల కోట్ల అప్పు మాత్రమే తీర్చారని తెలిపారు. నెలకు రూ.6వేల కోట్ల అప్పు తీరుస్తాన్నమనేది అబద్ధమని స్పష్టం చేశారు. రూ.2వేల కోట్లే చెల్లిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వల్ల తెలంగాణకు ముప్పు పొంచి ఉన్నదని హెచ్చరించారు. రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు.

# మోదీ ఒక్కరే!

**మొదటిపేజీ తరువాయి..**



1964న ఆయన మరణించే వరకు ప్రధానిగానే ఉన్నారు. అలా మొత్తం 4,398 రోజులు ప్రధానిగా కొనసాగారు. ఇంతకాలం పదిలంగా ఉన్న ఈ రికార్డును మోదీ జూన్ 10న చెరిపేయబోతున్నారు. ఈ నెల 10తో మోదీ ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకుంటారు. మోదీ మొదటిసారిగా మే 26, 2014న ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన ప్రధానిగా కొనసాగుతున్నారు. మోదీ ఇంతకుముందు కూడా ప్రధానిగా మరో రికార్డును బద్దలు కొట్టారు.వరుసగా, అత్యధిక కాలం ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ రికార్డును జూలై 5, 2025న దాటేశారు. ఇందిరా గాంధీ జనవరి 24, 1966న ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి, వరుసగా 4,077 రోజులపాటు కొనసాగారు. ఆమె మార్చి 24, 1977లో వరకు ప్రధానిగా కొనసాగారు. అలా, ఇందిరాగాంధీ కంటే ఎక్కువ రోజులు వరుసగా ప్రధానిగా మోదీ కొనసాగుతున్నారు.

# విద్యుత్ డిస్కమ్ మూడు ముక్కలు

**మొదటిపేజీ తరువాయి..**

ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, సర్ అవగాహనా, బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం లో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గతంలో కమర్షియల్, ఇండస్ట్రియల్ విభాగాల నుండి వచ్చే ఆదాయంలో నుండి ఏటా రూ.10 వేల కోట్లు ఉచిత వ్యవసాయవిద్యుత్ కోసం వాడేవారమని, ఇప్పుడు లాభాలు వచ్చేవి ప్రైవేటుకు ఇచ్చి,కరెంట్ డిపార్ట్‌మెంట్‌పై ఉన్న రూ.35,000 కోట్ల బాకీని రైతు డిస్కాంపై నెడుతున్నారని మండిపడ్డారు. దీనివల్ల భవిష్యత్తులో రైతులకు ఉచిత కరెంట్ అందకుండా చేసేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని, ఈ వేల కోట్ల కుంభకోణాన్ని ప్రజలందరికీ వివరించి కాంగ్రెస్ గుట్టు రట్టు చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు వేముల పిలుపునిచ్చారు. ప్రజల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ తన సొంత ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ధ్వజమెత్తారు. కోట్ల రూపాయల విలువైన ఆ బస్టాండ్ స్థలాన్ని ప్రజల అవసరాలకు కాకుండా, వారి సొంత కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కోసం కేటాయించుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణలో పవన్ కళ్యాణ్ ఇక్కడ సభల పెడుతా అనడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే బాధపడి 11 రోజులు అన్నం తినని పవన్ కళ్యాణ్ ఇవాళ మన గడ్డపైకొచ్చి పునర్నిర్మాణం గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

# ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం

- 21మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు
- ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**



దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెంట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువమంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తామని తెలిపారు.

# తెలంగాణ అభివృద్ధికి విదేశీ సహకారం!

**మొదటిపేజీ తరువాయి..**

స్కిల్స్ యూనివర్సిటీ,అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు(ఏటీసీలు), పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధన విధానాలను మార్చేందుకు తురింగియా సహకారం కావాలని కోరారు. సీఎం రేవంత్వ్యాఖ్యలకు స్పందించిన తురింగియా సీఎం మారియో వోయిట్ తెలంగాణ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు రూపొందించేందుకు తమ పరిశ్రమలు, విద్యాసంస్థలు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జర్మనీలో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు ఏమిటో గుర్తించి, వాటికి అనుగుణంగా తెలంగాణ యువతకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా ఇప్పటికే జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు.

**ప్రపంచ స్థాయి మెడికల్ టూరిజం కేంద్రంగా**

భారత్‌లో పర్యటిస్తున్న దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మెడికల్ టూరిజం, పరిశ్రమలు, పెట్టుబడులు వంటి పలు రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై ఇరు పక్షాలు చర్చించాయి. తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ ప్రత్యేకతలను దక్షిణాఫ్రికా ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అత్యాధునిక రంగాలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేసి ప్రపంచానికి అందించే కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందిందని సీఎం తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దక్షిణాఫ్రికా బృందాన్ని కోరారు.

# అందుబాటులోకి 150, 200 ఎంఎల్ బాటిళ్లు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మద్యం సీసాల పరిమాణాలకు అదనంగా కొత్త సైజులను ప్రవేశపెట్టేందుకు చర్యలు ప్రారంభించింది. పాత నిబంధనలను సవరిస్తూ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మార్కెట్లో 90 ఎంఎల్, 180 ఎంఎల్, 375 ఎంఎల్,750ఎంఎల్ పరిమాణాల్లో బాటిళ్లు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్తగా 150, 200 ఎంఎల్ మద్యం సీసాలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అయితే, మద్యం ధరల్లో ఎలాంటి మార్పులు ఉం డబోవని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

# ఆరోగ్యంగా ఉంటే అదే పెద్ద సంపద

**మొదటిపేజీ తరువాయి..**

మనుగడ సాధ్యమని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం కాపాడేందుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంచి అలవాట్లతోనే ఆరోగ్యం కాపాడుకోవచ్చని చెప్పారు. యోగా, ధ్యానం చేస్తే అనారోగ్యం దరిచేరదని పేర్కొన్నారు. మనిషికి ఆరోగ్యాన్ని మించిన ఆస్తి లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న వారే నిజమైన ధనవంతులని చెప్పుకొచ్చారు. ఆరోగ్యవంతులైన పౌరులు ఆరోగ్యకరమైన దేశాన్ని తయారు చేస్తారని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ బాగా పని చేస్తున్నారని ప్రశంసించారు.

# కర్నాటక సిఎంగా డికె ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి..**

సిద్ధరామయ్యను వేదికపైనే డీకే సత్కరించారు. జి. పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా, మరో 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. మాజీ సీఎం సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడు ప్రియాంక్ ఖర్గేకు మంత్రివర్గంలో చోటుదక్కింది. డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13 మంది చేత గవర్నర్ గెహ్లాట్ తావర్ చందర్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు.

# ధరల రెక్కలు విచ్చుకోనున్న భూములు

**మొదటిపేజీ తరువాయి..**

విలువలు పెరిగాయి. ఔటర్ రింగ్‌రోడ్, రీజినల్ రింగ్ రోడ్, అభివృద్ధి కారిడార్లు వంటి ప్రాజెక్టుల ప్రభావాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రాంతాల్లో భూముల విలువలు పెరిగిన నేపథ్యంలో మార్కెట్ విలువలను సవరించింది. ప్లాట్ల మార్కెట్ విలువల్లో ఉన్న అసమానతలను తొలగించేందుకు హేతుబద్ధీకరణ చేపట్టింది. కొన్ని ప్రాంతాల్లో అన్ని అంతస్తుల ప్లాట్లకు ఒకే మార్కెట్ విలువను అమలు చేయాలని నిర్ణయించింది. అలాగే హెచ్ఎండిఎ, క్యూర్ ఇతర ప్రాంతాలకు కనీసప్రాథమిక మార్కెట్ రేట్లను నిర్ణయించింది. వ్యవసాయ భూములు, ప్లాట్లు, ప్లాట్లకు కొత్త కనీస మార్కెట్ విలువలను ఖరారు చేయడంతోపాటు నిర్మాణ రేట్లను కూడా సవరించింది. ఆర్‌సీసీ, నాన్-ఆర్‌సీసీ నిర్మాణాలకు సంబంధించిన విలువల్లో మార్పులు చేసింది. భూ లావాదేవీల్లో పార దర్శకతను పెంచడం, మార్కెట్ ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలు నిర్ణయించడం ఈ సవరణల ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో మరో పరిణామం

**మొదటిపేజీ తరువాయి..**

సోదాలు చేపట్టారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసులో భుజంగరావు కీలక నిందితుడిగా ఉండి అరెస్ట్ అయి జ్యుడిషియల్ రిమాండ్‌కు వెళ్లి ప్రస్తుతం సస్పెండ్‌లో ఉన్నారు. పోలీస్ శాఖలో పనిచేసిన సమయంలో భారీగా ఆస్తులు కూడబెట్టారనే అభియోగం నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో 15 చోట్ల సోదాలు నిర్వహి ంచారు. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు భుజంగరావును చేశారు. ఏసీబీ సోదాల్లో ఆయనకు సూర్యాపేటలో 27 ఎకరాలకు పైగా వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఐదు ఇంటి స్థలాలు, రెండు ఇళ్లు, హైదరాబాద్‌లో కమర్షియల్ భవనం, కిలో బంగారు నగలు, బ్యాంకు ఖాతాలో రూ.3.83 లక్షలున్నట్లు తేలింది. సోదాల్లో రూ.5.92 కోట్ల విలువైన సొత్తును గుర్తించారు. 29 మద్యం సీసాలు కూడా లభించడంతో ఏసీబీ అధికారులు ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఓటర్ల జాబితా సవరణ విధానాలపై దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరమని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచే వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని, ముఖ్యంగా రాహుల్ గాంధీ నాయకత్వాన్ని అడ్డుకోవాలనే రాజకీయ ఉద్దేశంతో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.ఇటీవల వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల నుంచి పేర్లు తొలగించబడిన ఘటనలు ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడులకు నిదర్శనమని పేర్కొన్నారు. ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి ఓటరు తన పేరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, బూత్ లెవెల్ అధికారులతో బి ఎల్ ఓ నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు.దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమితులైన కట్ల రంగారావు గారితో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం. ప్రతి ఓటు విలువైనది. ప్రజల స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలి." అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.



# డీసీఎంలు ఢీకొని వ్యక్తి .. 132 గొర్రెలు మృతి

## ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

డిండి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో జరిగిన విషాదకర ఘటనలో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రానికి చెందిన "గొర్ల కాపరి ఎల్లయ్యతో పాటు 136 గొర్రెలు మృతి" చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , గొర్రెలు మరియు మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత–తిరుపతయ్య , కార్పొరేషన్ డైరెక్టర్ క్యామ మల్లేష్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుల స్వస్థల ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తో ఫోన్‌లో మాట్లాడి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.తదుపరి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుడు ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తక్షణ సహాయంగా యాదవ సంఘం తరఫున రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గొర్ల కాపరులు తమ జీవనాధారమైన గొర్రెలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, తద్వారా ఇలాటి అనుకోని ఘటనలు జరిగినప్పుడు ఆర్థిక భద్రత లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యాదవ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# టియూడబ్ల్యూజే (ఐజేయు) దేవరకొండ డివిజన్ సహాయ కార్యదర్శిగా ఇలియాస్ బాబా నియామకం

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియూడబ్ల్యూజే – ఐజేయు) దేవరకొండ డివిజన్ సహాయ కార్యదర్శిగా 'జనం సాక్షి' దేవరకొండ రూరల్ కాన్స్టిట్యూయెన్సీ (ఆర్ సి) ప్రతినిధి ఇలియాస్ బాబా నియమితులయ్యారు.?ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, మరియు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు ల సంయుక్త అధ్యక్షతన నల్గొండ జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభల వేదికగా డివిజన్ కమిటీని బలోపేతం చేసే దిశగా ఇలియాస్ బాబాను సహాయ కార్యదర్శిగా ఎన్నుకుంటూ అధికారికంగా ప్రకటించారు.హృదయపూర్వక శు భాకాంక్షలుజర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసే టియూడబ్ల్యూజే సంఘంలో కీలక బాధ్యతలు స్వీకరించిన ఇలియాస్ బాబా కి తోటి జర్నలిస్టు మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు దేవరకొండ డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో డివిజన్ పరిధిలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మరిన్ని మంచి కార్యక్రమాలు జరగాలని వారు ఆకాంక్షించారు.?తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా డివిజన్ పెద్దలకు ఇలియాస్ బాబా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెప్మా సివో ఇష్టారాజ్యం..



## మున్సిపల్ యాక్టివ్ 2019 ఉల్లంఘన...

## మాజీ కార్పొరేటర్ ల అండ దండలు..

## మున్సిపల్ కమిషనర్ ,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు..

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)

కరీంనగర్‌లో అనుమతి లేకుండా ఇల్లు నిర్మాణం -- మున్సిపాలిటీ చర్యలు ఎక్కడ?
నగరంలో కిసాన్ నగర్ 28 డివిజన్ లోమున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా ఇళ్ల నిర్మాణం చేస్తున్న ,మున్సిపల్ లో పనిచేస్తున్న అధికారి, మున్సిపల్ అధికారుల అండదండలతో మాజీ కార్పొరేటర్ల సహాయంతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దర్జాగా ఇల్లు నిర్మాణం చేస్తున్నారు.

27 4 2026 తేదీ రోజున మున్సిపల్ కార్యాలయంలో 28 డివిజన్ కు సంబంధించిన సామాజిక కార్యకర్త రోళ్ళ సతీష్ ఫిర్యాదు..అధికారులు ఎలాంటి చర్య తీసుకుని ఎడల రెండు నెలలు గడిచిన కూడా ఇల్లు నిర్మాణం జరుగుతున్న కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు దీనిపై మరోసారి 25 5 2026 రోజున జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఒక మహిళ రాజకీయ సపోర్టుతో ఇంటి నిర్మాణం చేస్తూ ఎలాంటి సెట్ బ్యాక్ తీసుకోకుండా నిర్మాణం జరుగుతున్న కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. ఆమె వెంట రాజకీయ బలం.. అధికారుల సపోర్టు, తో నిర్మాణం చేస్తుంది. గతంలో కూడా పలుమార్లు మహిళా అధికారి పై ఫిర్యాదు చేయడం జరిగింది. నగర పరిధిలో భవన నిర్మాణానికి ముందుగా మున్సిపాలిటీ నుంచి అనుమతులు పొందడం తప్పనిసరి అయినప్పటికీ, నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇల్లు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయం నుండి అనుమతులు



లేకుండానే నిర్మాణ చేస్తే అదే రోజు కూల్చటం జరుగుతుంది .కానీ ఈ అధికారి మున్సిపల్ కార్యాలయంలో ఒక ఉన్నతమైన హోదాలో ఉండి ఇలాంటి నిర్మాణాలు చేయటం స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు సంబంధించిన పేదవాళ్లు ప్రభుత్వ భూముల్లో నిర్మాణం చేస్తేనే చట్టాలు వర్తిస్తాయి అన్నట్టు అధికారులు జెసిబి తీసుకొచ్చి కూల్చడం జరుగుతుంది.అందరికి తెలిసిందే కానీ ఈమె పై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఈ నిర్మాణానికి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇల్లును కూల్చివేయాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో రోడ్లు, డ్రైనేజీ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ చట్టాల ప్రకారం అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయడం, అవసరమైతే నిర్మాణాలను నిలిపివేయడం అధికారుల బాధ్యత. అయితే, ఈ వ్యవహారంలో మున్సిపల్ అధికారులు ఎంతవరకు పర్యవేక్షణ చేపట్టారనే అంశంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ప్రజలు కూడా ఇల్లు లేదా ఇతర భవన నిర్మాణాలకు ముందు తప్పనిసరిగా మున్సిపల్ అనుమతులు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు, జరిమానాలు విధించే అవకాశం ఉంది. వెంటనే సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఇల్లు నిర్మాణాన్ని ఆపివేయాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.

# కొండ భీమనపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

## ప్రారంభించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

## ఎం.వి.ఆర్ ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో 10 రోజుల పాటు శిబిరం

## ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీ మరియు భోజన వసతి కల్పన అభినందనీయం

## గుత్తా సుఖేందర్ రెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో ఎం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఎన్నారై మునుకుంట్ల తిరుమల్ రెడ్డి, కొండ భీమనపల్లి మాజీ సర్పంచ్ విద్యావతి వెంకటరెడ్డిల ప్రత్యేక చొరవతో ఈ కమిటీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.?గ్రామంలోని సరస్వతమ్మ ఫంక్షన్ హాల్‌లో ప్రసిద్ధ శంకర నేత్రాలయ వారి సహకారంతో పది రోజుల పాటు ఈ శిబిరం కొనసాగనుంది. ఇందులో భాగంగా మొబైల్ సర్జికల్ బస్సు ద్వారా అత్యాధునిక కంటి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు, ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తున్నారు. అలాగే కంటి పరీక్షల కోసం వచ్చే రోగులకు, వారి సహాయకులకు పది రోజుల పాటు ఉచిత భోజన వసతిని కూడా ఫౌండేషన్ నిర్వాహకులు కల్పించారు.ఎన్నారైల సేవలు అభినందనీయం: శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ.. ఎన్నారైలు తమ స్వగ్రామాలపై మమకారంతో, ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు శంకర నేత్రాలయ వంటి అంతర్జాతీయ స్థాయి సంస్థతో వైద్యం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న లబ్ధిదారులకు చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే బాలునాయక్ చేతుల





మీదుగా ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.?ఈ శిబిరానికి దేవరకొండ మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నందుకు మండల ప్రజలు ఎం.వి.ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ, తహసీల్దార్ సంజీవకుమార్, స్థానిక సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీను, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పున్న వెంకటేశ్వర్లు, టీజేఎస్ మాసారం ప్రేమ్ కుమార్, ముత్యాల రవి యాదవ్, పులిపాటి సన్నీ, హనుమంతు వెంకటేష్ గౌడ్, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పల్లా నరసింహారెడ్డి , దేవేందర్ నాయక్, శ్రీధర్ నీలాధర్ గౌడ్, చంద్రయ్య , గుండాల వెంకట్ యాదవ్ ,మరియు ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండలో 4 నుండి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు

## పట్టణంలోని 20 వార్డుల్లో పర్యటించనున్న మున్సిపల్ సిబ్బంది

## పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పిలుపు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పురపాలక సంఘం పరిధిలోని 20 వార్డులలో ఈ నెల 4వ తేదీ (గురువారం) నుండి ప్రత్యేక వార్డు సభలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా.. 99 రోజుల ప్రణాళిక మరియు పర్యావరణ వారోత్సవాల పురస్కరించుకొని ఈ సభలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.సభలు నిర్వహించే తేదీలు:ఈ వార్డు సభలు జూన్ 04, జూన్ 06, జూన్ 08 మరియు జూన్ 10 తేదీలలో పట్టణంలోని అన్ని వార్డులలో విడతల వారీగా జరుగుతాయి.చర్చించబోయే ముఖ్య అంశాలు (ఎజెండా)ఈ సభలలో ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కింది అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.?పర్యావరణం - వ్యర్థాల నిర్వహణ: ఎస్ డబ్ల్యూ ఎం నియమాలు-2026 అమలు, మొక్కల పెంపకం మరియు పర్యావరణ పరిరక్షణ.వర్షాకాల సంసిద్ధత: మురుగు కాలువల శుభ్రత, వర్షపు నీటి నిర్వహణ.?పౌర వసతులు: తాగునీటి సరఫరా, మెరుగైన పారిశుద్ధ్యం, రహదారులు మరియు వీధి దీపాల నిర్వహణ.ప్రజా సమస్యలు: స్థానిక ప్రజల నుండి ఫిర్యాదుల స్వీకరణ, వాటి పరిష్కారం.కమిషనర్ విజ్ఞప్తి:దేవరకొండ పట్టణాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని కమిషనర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. వార్డులలోని సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఇదొక మంచి అవకాశమని, కావున పట్టణ ప్రజలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వార్డు సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# టీయూడబ్ల్యూజే - ఐజేయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా గాదే గిరిధర్ రావు ఎన్నిక

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## గాదే గిరిధర్ రావు

**దేవరకొండ నీలగిరి వార్త**



టీయూడబ్ల్యూజే - ఐజేయు నల్గొండ జిల్లా మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో టీయూడబ్ల్యూజే - ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరాట్ అలీ సమక్షంలో దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదే గిరిధర్ రావు పాల్గొని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలపై సుదీర్ఘంగా మాట్లాడారు.?ఈ సందర్భంగా గాదే గిరిధర్ రావు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ విధులను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వారి సంక్షేమం, భద్రత కోసం యూనియన్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.?"జర్నలిస్టుల అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మంజూరుతో పాటు పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా యూనియన్ తరపున గట్టిగా కృషి చేస్తాం."గాదే గిరిధర్ రావు, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు?ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విరాట్ అలీతో పాటు జిల్లా, డివిజన్ స్థాయిలకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు మరియు సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కలకోవ గ్రామంలో నూతన భవన నిర్మాణ కార్మిక సంఘం ఏకగ్రీవ ఎన్నిక

## భవన నిర్మాణ కార్మిక సంఘంఅధ్యక్షులుగా పనస శ్రీను"

## కార్యదర్శిగా మామిడి నాగేంద్రబాబు"ఎన్నిక

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 03**

మునగాల: మండలపరిధిలోని కలకోవా గ్రామంలో జిల్లాకమిటీ ఆదేశానుసారంమండలకమిటీఆధ్వర్యంలో,జిల్లాకమిటీసభ్యులు గంట వెంకన్న, కోలా ఆంజనేయులు, మండల కమిటీ అధ్యక్షులు ఎస్కే దస్తగిరి కార్యదర్శి అల్లి నాగరాజు, మాజీ జిల్లాకమిటీఅధ్యక్షుడు రావుల పెంట వెంకయ్య, మండల కోశాధికారి మామిడి నాగేంద్రబాబు, నూతనకమిటీ వేయడం జరిగింది, అధ్యక్షులుగా పనస శీను, కార్యదర్శిగా మామిడి నాగేంద్రబాబు,కోశాధికారిగా సురభి రమేష్,ఉపాధ్యక్షులుగా కొంపెల్లి అయ్యన్న, వనస తిరపయ్య,నిమ్మ వెంకటేశ్వర్లు, సురభి శీను,బొడ్డుపల్లి మైసయ్య, మామిడి సురేషు, తొండల వీరబాబు, సిద్దులు నాగేశ్వరరావు, తదితర కమిటీసభ్యులను ఎన్నుకోవడం జరిగింది, ఈకార్యక్రమంలోబోడుపల్లి శ్రీను పనస చిన్న శ్రీను, చాలా మంది కార్మికులకు పాల్గొన్నారు.





# త్వరలో తాడ్వాయి గ్రామంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన... బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 03**

మునగాల:మండల పరిధిలోని,65 వ జాతీయ రహదారి నుండి నేలమర్రి వరకు 24 కోట్ల రూపాయలతో మంజురైన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు త్వరలో తాడ్వాయి గ్రామంలో శివాలయం వద్ద రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాలశాఖ మంత్రీవర్యులు కెప్టెన్ యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతిరెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మండలకాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండమీది లక్ష్మినారాయణ,వల్లోజ్ శీను,గట్టు వెంకటేశ్వర్లు,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,రణబోతు సైదిరెడ్డి,సోమపంగు గోపి,సుత్తారి మేస్త్రిలు పుల్లారావు,నాగరాజు, కిరణ్,తదితరులు పాల్గొన్నారులి.



# నీటిని బ్రతుకనిద్దాం - భావితరాలకు బ్రతుకునిద్దాం: ఏపిఓ గుంటుక వెంకటేశం

**నాంపల్లి నీలగిరి వార్త జూన్ 03:**

నీటిని బ్రతుకనిద్దాం భావితరాలకు బ్రతుకునిద్దాం అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు నడుం బిగించాలని ఏపీఓ పిలుపునిచ్చారు. బుధవారం నాడు దామెర గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 'జలసంజయ్ జన్ భాగీదారి' ప్రచారకార్యక్రమంలో పాల్గొని ు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే వివిధ నీటి సంరక్షణ పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూచనలు:ఇంటింటా ఇంకుడు గుంతలు: ప్రతి ఇంటి పరిధిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి. ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని భద్రపరుచుకోవాలి. బోర్వెల్ రీఛార్జ్: రైతులు తమ పొలాల్లో ఉన్న బోర్ల వద్ద 'బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్'లను నిర్మించుకోవాలి. భూసార, నీటి సంరక్షణ: వ్యవసాయ భూముల్లో వాలుకు అడ్డంగా మట్టి కట్టలు వేసుకోవాలి. అలాగే రైతు పొలాల్లో ఫామ్ పాండ్స్ (పంటకుంటలు) నిర్మించుకోవాలి. చెరువుల పూడికతీత: ఉపాధి హామీ కింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయి. ఈ పూడిక మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు. గుట్టల చుట్టూ కందకాలు తవ్వి నీటిని నిల్వ చేయాలి. ఉపాధి హామీతో పండ్లతోటల పెంపకం: చిన్న, సన్నకారు రైతులు పండ్లతోటల పెంపకం చేపట్టాలి. మొక్కలు నాటడానికి గుంతలు తీయడం, మొక్కల కొనుగోలుతో పాటు.. వాటి నిర్వహణ కోసం మూడు సంవత్సరాల వరకు ప్రతి నెల ఉపాధి హామీ నిధుల ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జిల్లా శోభా సహదేవ్, ఉప సర్పంచ్ కాటబోయిన శంకర్ వార్డు సభ్యులు పూదరి సైదులు కదారి పెద్దులు ,పంచాయతీ కార్యదర్శి ఏ, శ్రీనివాసరెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ కె, నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మంగి పద్మ, విఓఏ లు దామెర జ్యోతి నక్క కవిత ఉపాధి హామీ కూలీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల ఆక్రములపై చర్యలు తీసుకోవాలి. మత్స్య సహకార సంఘం డిమాండ్

## తాడువాయిమత్స్య సహకార సంఘం అధ్యక్షులు: పిట్టల శ్రీను"బిట్టు లింగయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: జూన్ 3**

మునగాల:మండల కేంద్రంలోని ఊర చెరువు మరియు తాడ్వాయి గ్రామ శివారులోని ఎర్ర చెరువు ను అక్రమంగా కొంతమంది ఆక్రమించి పెద్ద ఎత్తున మట్టి పోయిస్తూ స్వాధీనం చేసుకున్నప్పటికీ, చెరువు భూములను రక్షించి ఆక్రమణలనుఅడ్డుకోవాల్సిన సంబంధిత రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడం సరైన కాదని, తక్షణమే చెరువు ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని మునగాల, తాడ్వాయి మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పిట్టల శీను, బిట్టు లింగయ్య డిమాండ్ చేశారు, బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మునగాల గ్రామంలోని ఊరచెరువును మరియు తాడ్వాయి గ్రామంలోని ఎర్ర చెరువును గత రెండు నెలలుగా కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొని చెరువు శిఖం భూముల్లోమట్టితోలకం పనులు నిర్వహిస్తూ, అక్రమంగా స్వాధీనం చేసుకోవడంపై తాము ఇప్పటికే మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ మరియు నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ ఇరు శాఖల అధికారులు సంబంధిత అక్రమనదారులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా రోజురోజుకు చెరువు శిఖం భూములపై ఆక్రమణదారులు పెత్తనం చెలాయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, చెరువుల ఆక్రములపై స్థానిక అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు మరియుప్రజాప్రతినిధులు సైతం అధికారులకు పలుమార్లు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికీ



సంబంధిత రెవెన్యూ మరియు నీటిపారుదల శాఖ అధికారులు నేటి వరకు ఆక్రమణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు, ఇప్పటికే ఇరు చెరువుల్లో చెరువు సరిహద్దుల్లో ఉన్న రైతులు పెద్ద ఎత్తున ఆక్రమించుకోవడంతో చెరువు విస్తీర్ణం తగ్గి తాగు సాగునీటికి మరియు చెరువుల్లో మత్స్య సంపదపై జీవనం గడిస్తున్న మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే చెరువు ఆక్రములపై దృష్టి పెట్టి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# చెక్ బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు శిక్ష.

## రూ. 11 లక్షలు చెల్లించాలని కోదాడ కోర్టు తీర్పు.

## చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 03**

మునగాల:? చెక్ బౌన్స్ కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ కోర్టు బుధవారం తీర్పు వెల్లడించింది. కోర్టు వివరాల ప్రకారం 2016వ సంవత్సరంలో కోదాడ పట్టణానికి చెందిన కర్నాటి అశోక్ వద్ద నుంచి ఎలగందుల శ్రీనివాసరావు రూ. 11 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ఆ మొత్తానికి అశోక్‌కు చెక్ ఇచ్చాడు. అయితే, ఆ చెక్కును బ్యాంకులో వేయగా ఖాతాలో తగినంత సొమ్ము లేకపోవడంతో బౌన్స్ అయింది.

?దీనిపై బాధితుడు అశోక్ కోర్టును ఆశ్రయించారు.విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో నిందితుడు శ్రీనివాసరావుకు ఆరు నెలల జైలు శిక్షతో పాటు, చెక్ మొత్తమైన రూ. 11 లక్షలను బాధితుడికి చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఈ మొత్తాన్ని నెల రోజుల్లోగా చెల్లించని పక్షంలో, అదనంగా మరొక నెల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. బాధితుడి తరపున న్యాయవాది కంచర్ల శరత్ కుమార్, కోర్టులో వాదనలు వినిపించారు.

# గుత్తా సుఖేందర్ రెడ్డిని సన్మానించిన గోవిందు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలంలోని కట్ట కొమ్ముతాండ ఉప సర్పంచ్ గోవిందు నాయక్ బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గోవింద్ నాయక్ ను గుత్త సుఖేందర్ రెడ్డికి పరిచయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని తెలిపారు. నూతనంగా కట్ట కొమ్ముతాండా ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారని తెలియజేయడంతో సుఖేందర్ రెడ్డి సైతం గోవిందు నాయక్ ను అభినందించి తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట కొమ్ముతాండ మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య నాయక్, ఆరో వార్డు కౌన్సిలర్ మహమ్మద్ యూనుస్ తదితరులు ఉన్నారు.



# కోదాడలో రాయితీపై జీలుగు విత్తనాల పంపిణీ ప్రారంభం

## సబ్సిడీ జీలుగు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి.

## కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూన్ 03**

మునగాల:కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం రైతులకు రాయితీపై జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి రైతులకు విత్తన బస్తాలను అందజేసి మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జీలుగు విత్తనాలను ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో అందిస్తోందన్నారు. 30 కేజీల బస్తాకు రాయితీ పోగా రైతులు తమ వాటా కింద రూ. 2452 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. విత్తనాలు కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను వ్యవసాయ అధికారులతో ధ్రువీకరించుకొని తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సబ్సిడీ విత్తనాలను రైతు సోదరులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు తొందరపడకుండా, వర్షాలు పడ్డాక భూమిలో సరైన పదును (తేమ) చూసుకుని జీలుగు విత్తనాలు చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు పిచ్చయ్య, నగేష్, పిఎసిఎస్ సీఈఓ మంద వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.





# చెరువు భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలి: కట్ట స్వామి

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 3:**

గట్టుపల్ మండలంలోని తెరటపల్లి పెద్ద చెరువుకు చెందిన 353 సర్వే నెంబర్ లో 71 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని బి ఆర్ఎస్ నాయకులు స్థానికుడు కట్ట స్వామి ఆరోపించారు. బుధవారం తేరటుపల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడారు.చెరువు భూమిని సర్వే చేసి కబ్జాల నుంచి రక్షించాలని గత ఆరు నెలలుగా జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోలకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేదన్నారు.వ్యవసాయ భూమికి దారి కల్పించే పేరుతో కొందరు వ్యక్తులు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై తప్పుడు సర్వేలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని తెలిపారు. వెంటనే అధికారులు చెరువుకు సంబంధించిన 71 ఎకరాల భూమిని సర్వే చేసి, కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని కట్ట స్వామి డిమాండ్ చేశారు. లేనిచో న్యాయస్థానాలను ఆశ్రయించైనా న్యాయం జరిగే వరకూ పోరాడుతానని హెచ్చరించారు.





# శతాధివృద్ధుడు మృతి

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామానికి చెందిన నల్ల వెంకులు (103) తుది శ్వాస విడిచారు. వారు మైనంపల్లి గ్రామానికి గతంలో వార్డు సభ్యులుగా పనిచేసినట్లు ప్రస్తుత సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ తెలియజేశారు. వారు ప్రస్తుత కాలంలో వంద సంవత్సరాలు జీవించి చివరి తుది శ్వాస వరకు ఆరోగ్యంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. తన కుటుంబంలోని అనేక సంఘటనలను చివరి వరకు చూశారని నిన్న మొన్నటి వరకు అందరితో పలకరింపులతో మాట్లాడే వ్యక్తిగా కనిపించారని. తన కుటుంబం సైతం కొడుకులను కుమారులను కూతుళ్లను మనవరాలను ముని మనవరాలను చూసిన వ్యక్తిగా పేరుగాంచారు. వారి మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోతుందని గ్రామస్తులు గ్రామ పెద్దలు పలు రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ప్రజలకు మరింత పారదర్శకమైన పోలీసింగ్ సేవలను అందించాలి

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**తాండూరు, జూన్ 3 నీలగిరి వార్త :**

ప్రజలకు మరింత పారదర్శకమైన పోలీసింగ్ సేవలను అందించాలి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సూచించారు. బుధవారం తాండూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ తాండూరు పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయ నిర్వహణ, రికార్డుల భద్రత, సిబ్బంది విధి నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. స్టేషన్ డైరీలు, పెండింగ్ కేసుల పురోగతి, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, హిస్టరీ షీట్లు, ఆర్డర్ బుక్, బీట్ బుక్స్, వారెంట్ల అమలు స్థితిగతులతో పాటు స్వాధీనం చేసుకున్న ఆస్తుల రికార్డులు , కేసు ప్రాపర్టీల భద్రత వంటి పలు కీలక అంశాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు, పోలీసులకు-ప్రజలకు మధ్య ఎలాంటి అంతరాలు లేకుండా నిరంతరం అందుబాటులో ఉండే విధంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లో ఎలాంటి రికార్డులను పెండింగ్‌లో పెట్టకూడదని, ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లల రక్షణ వారిపై జరిగే నేరాల కేసుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉంటూ, ప్రత్యేక నిఘా ఉంచాలని, బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాస్త్ర సాంకేతికతను జోడించి రాత్రి వేళల్లో గస్తీ నిరంతరం కొనసాగించాలని, పాత నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని పేర్కొన్నారు.రాబోయే ప్రతిష్టాత్మక బోనాలు , మొహర్రం పండుగలను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ శాంతిభద్రతల పరిరక్షణపై అధికారులకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. పట్టణంలోని సమస్యాత్మక, ముఖ్యమైన ప్రాంతాలలో సీసీటీవీ కెమెరాల నిఘాను మరింత బలోపేతం చేయాలని, జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తాండూర్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ , ఎస్ఐ లు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శిల్పానగర్‌లో వైభవంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## పాల్గొన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు

**నాగారం నీలగిరి వార్త**

నాగారం డివిజన్ పరిధిలోని శిల్పానగర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం వైభవంగా జరిగింది. నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ?గృహప్రవేశం చేసుకున్న కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఒక్క పేదవాడికి అందేలా తామంతా నిరంతరం కృషి చేస్తామని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి, హరిబాబు, శ్రీమతి సుమిత్ర సురేష్, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు పంగా ముత్యాలు, కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నార్లు కిష్టిగారి రవి, పంగా శ్రీహరి కౌకుంట్ల జీవన్ రెడ్డి, వంగేటి పర్వత్ రెడ్డి, కందాడి శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్, పంగా సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నీ యాదవ్, దాసోం నర్సింహారావుతో పాటు స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రతిభ చాటిన అఖిలకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్: రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం దేవుని బండ తండాకు చెందిన విద్యార్థిని డి. అఖిల విద్యా రంగంలో ప్రతిభ కనబర్చడంతో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆమెను, ఆమె తల్లి తదితర కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అఖిల ఇంటర్మీడియట్‌లో టాపర్‌గా నిలవడంతో పాటు, ఈఏపీసెట్‌లో 21,536వ ర్యాంకు సాధించింది. అదేవిధంగా ప్రతిష్ఠాత్మకమైన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో 831వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల బాలికలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అఖిల సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కష్టపడి చదివితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో విజయాలు సాధించగలరని అన్నారు. అఖిల విజయానికి సహకరించిన ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, గ్రామస్తులు అఖిలకు శుభాకాంక్షలు తెలిపారు..



# నవాబుపేట్ మండల ఇన్చార్జి చిట్టి గిద్ద కిష్టయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ అధ్యక్షుడిగా ముత్తి గారి శశిరాజు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ వికారాబాద్ మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ వేయడం జరిగింది అధ్యక్షులుగా ముత్తి గారి శశి రాజు అధికార ప్రతినిధి పి ప్రశాంత్ మాదిగ ఉపాధ్యక్షులు పి సురేష్ మాదిగ పి వెంకటేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి పి ధర్మయ్య మాదిగ కార్యదర్శులు పి భీమయ్య మాదిగ ఎం నరసింహ మాదిగ కోశాధికారి ఎం పోచయ్య మాదిగ ప్రచార కార్యదర్శులు ఏం రవి కాంత్ మాదిగ ఎం విజయ్ కుమార్ కార్యవర్గ సభ్యులు పి పరమేష్ మాదిగ. పి రవీందర్ మాదిగ ఎం రాజు మాదిగ ఎం విజయ్ కుమార్ మాదిగ సలహాదారు పి శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త.. శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట డివిజన్ లో ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ముఖ్య అతిథిగా, తిరుపతి రెడ్డి , నిమ్మల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలలో పాల్గొనడం జరిగింది.కేక్ కటింగ్ తో పాటు గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చిన్నారులకు స్కూల్ బ్యాగ్ లో పంపిణీ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్, కొమండ్ల శ్రీనివాస్ రెడ్డి, నవతారెడ్డి, మమత, వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రవికుమార్, నరేందర్ యాదవ్, కార్తీక్ రాయల, శేఖర్ గౌడ్ వేణుగోపాల్, గోపరాజు శ్రీనివాస్ రావు, అనిల్ రెడ్డి, శివరాజ్, అల్లావుద్దీన్, జనార్దన్ గౌడ్, శ్రీకాంత్ శ్రీకాంత్ పర్నాంది, సంతోష్ రెడ్డి, బిక్షపతి, సంతోష్ రాజు, బాబు మియా, సలీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 12 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**రామచంద్రపురం నీలగిరి వార్త..**


మంగళవారం తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, భారతీయ జనతా పార్టీ భారతీ నగర్ డివిజన్ సభ్యులు కలిసి జాతీయ జెండాను ఎగరవే వేసి రాష్ట్ర సాధన కోసం అమరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం జరిగింది, తెలంగాణ రాష్ట్ర సాధనలో భారతీయ జనతా పార్టీ మద్దతును , తెలంగాణ ప్రజలు చిన్నమ్మగా పిలుచుకునే సుష్మా స్వరాజ్ ని గుర్తు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో భారతినగర్ డివిజన్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, నంద రెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు రజిని,రాఘవేందర్ రెడ్డి, రాజేశ్వరి,లక్ష్మణ్ గౌడ్, కనకరాజు, రాములు, ఎల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి ,శ్రీను, నాగేశ్వరరావు, శైలజ, కనకరాజు, లక్ష్మి, శరత్ కుమార్, స్వప్న సింగ్, అలివేలు మరియు బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో ఏపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మృతి

**తాండూరు, జూన్ 3 నీలగిరి వార్త :**

అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్నలిస్టు చిత్తారి అశోక్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు అశోక్ కుమార్ గతంలో సింగరేణి ఉద్యోగిగా పనిచేశారు. కొద్దిరోజుల తర్వాత వీఆర్ఎస్ తీసుకుని బాలానగర్ పారిశ్రామిక వాడలో ఒక చిన్నపాటి పరిశ్రమను నడిపేవారు. పరిశ్రమను మెదక్ జిల్లా కొండాపూర్ పారిశ్రామిక వాడలోకి మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇతరుణంలో మంగళవారం కొండాపూర్ వెళ్లిన ఆయనకు అక్కడే గుండెపోటు వచ్చింది. దీంతో అక్కడి పరిశ్రమ యజమానుల సంఘం నాయకులు హుటాహుటిన మేడ్చల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందారు. కరీంనగర్ జిల్లాకు చెందిన అశోక్ కుమార్ జర్నలిస్ట్ గాను, అంబేద్కర్ ప్రజాసంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ప్రజలకు అనేక సేవలందించారు. ఈ తరుణంలో ఆయన మృతి రాష్ట్రంలోని పీడిత ప్రజలకు తీరని లోటు అని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన కుమారుడు దుబాయ్ నుండి వచ్చిన తర్వాత అంత్యక్రియలు గురువారం ఉదయం 10 గంటలకు బోయిన్ పల్లి లో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



# తాడిపూడిలో కదిలిన పారిశుధ్య పనులు







**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

'నీలగిరి వార్త' పత్రికలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించారు. తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో మురుగు కాలువలు పూడిపోవడం, పారిశుధ్యం లోపించడం, తాగునీటి ఎద్దడి తదితర సమస్యలతో స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారంటూ మంగళవారం 'నీలగిరి వార్త'లో ఒక ప్రత్యేక కథనం ప్రచురితమైంది. గ్రామస్తుల ఇబ్బందులను కళ్లకు కట్టినట్టు చూపించిన ఈ వార్తపై పంచాయతీ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం తాడిపూడి గ్రామంలో పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. మురుగు కాలువల శుభ్రత: గ్రామంలోని ప్రధాన వీధుల్లో పూడికతో నిండిపోయిన మురుగు కాలువలను సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. నిల్వ ఉన్న మురుగునీరు సజావుగా సాగిపోయేలా చర్యలు తీసుకున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమం: దోమలు, అంటువ్యాధులు ప్రబలకుండా కాలువల వెంబడి, నివాస ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, నివారణ మందులను చల్లించారు. తాగునీటి సమస్యపై సమీక్ష: తాగునీటి ఎద్దడి ఉన్న ధులను పరిశీలించి, పైప్‌లైన్ లీకేజీలను అరికట్టేందుకు, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల హర్షం -- 'నీలగిరి వార్త'కు కృతజ్ఞతలుఏళ్ల తరబడి పారిశుధ్య సమస్యలతో నరకం చూస్తున్న తమ వీధుల వైపు అధికారులు చూసేలా చేసిన 'నీలగిరి వార్త' పత్రికకు తాడిపూడి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్త వచ్చిన వెంటనే స్పందించి పనులు ప్రారంభించిన పంచాయతీ అధికారులకు కూడా స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇకపై సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరుతున్నారు.

# ఖేత్ బచావో అభియాన్‌తో నేల ఆరోగ్యంపై అవగాహన

## రైతులకు ఉచితంగా కంది విత్తనాలు, పీపీ కిట్ల పంపిణీ

**తాండూర్ నీలగిరి వార్త**

రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు నేల సారాన్ని కాపాడే లక్ష్యంతో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన నేల -- శక్తివంతమైన రైతు -- సమృద్ధి భారతదేశం అనే అంశంపై గంపలపల్లి గ్రామంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నేల ఆరోగ్యం, సేంద్రియ పదార్థాల ప్రాధాన్యం, పంట అవశేషాల నిర్వహణ, నేల సారవంతత పెంపు వంటి అంశాలపై కృషి విజ్ఞాన కేంద్రం కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ కింద అర్హులైన రైతులకు ఉచితంగా కంది విత్తనాలు మరియు ప్లాంట్ ప్రొటెక్షన్ పీపీ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ మాట్లాడుతూ, పంట కోత అనంతరం వరి కొయ్యలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ కార్బన్ తగ్గిపోవడంతో పాటు ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. దీంతో నేల సారవంతత తగ్గి భవిష్యత్‌లో పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువులుగా వినియోగించాలని సూచించారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు వ్యవసాయ ఖర్చులను తగ్గించవచ్చని, అధిక దిగుబడులు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పంటల సాగు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనరేందర్, కేవీకే శాస్త్రవేత్తలు మహేష్, సాధ్వి, మండల వ్యవసాయ అధికారి సుష్మ, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, ఆచూలాపూర్, గంపలపల్లి గ్రామాలకు చెందిన రైతులు, మరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నిష్కళంక సేవతో పదవీ విరమణ చేసిన ఎంపీడీఓ రమణ

## ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే

**కొవ్వు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన రోజే పదవీ విరమణ తేదీ కూడా ఖరారవుతుందని, అయితే తన సుదీర్ఘ సర్వీసులో అందరి మన్ననలు పొంది, నిష్కళంకమైన రికార్డుతో పదవీ విరమణ చేయడం సామాన్యమైన విషయం కాదని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు కొనియాడారు. 41 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేస్తున్న కొవ్వూరు ఎంపీడీఓ రమణ కు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సన్మాన సభ నిర్వహించారు. ఎంపీపీ కాకర్ల నాయుడు అధ్యక్షతన జరిగిన

?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీడీఓ రమణ పనితీరును అభినందించారు. ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు సాధారణ ప్రజలతో కూడా ఆయన ఎంతో సమన్వయంతో వ్యవహరించేవారని గుర్తుచేశారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలకు, అర్జీలకు ఎల్లప్పుడూ నవ్వుతూ, సానుకూలంగా

స్పందించడం ఆయన ప్రత్యేకతని గుర్తుచేశారు. తాళ్లపూడి, కొవ్వూరు ఎంపిడివో గా పనిచేసిన కాలంలో ఆయనపై ప్రజాప్రతినిధుల నుంచి గానీ, ప్రజల నుంచి గానీ ఎలాంటి చిన్న ఫిర్యాదు కూడా రాలేదని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలను, గైడ్‌లైన్స్‌ను ఎప్పటికప్పుడు పాటిస్తూ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్‌ను చక్కగా నడిపించారని కొనియాడారు.

?రమణ పదవీ విరమణ చేస్తుండటం శాఖకు తీరని లోటని, ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో హాయిగా సాగిపోవాలని అభిప్రాయపడ్డారు.



?ఈ సన్మాన కార్యక్రమంలో మండల తహసిల్దార్ దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ బొంతా వెంకటలక్ష్మి, కాపవరం సొసైటీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులతో పాటు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో రమణ దంపతులను వేదికపై ఘనంగా సత్కరించి, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.

# అంబరాన్ని తాకిన నర్తనరేఖ సాంస్కృతిక సంబరాలు

## 30 రోజుల సమ్మర్ క్యాంప్‌కు ఘన ముగింపు

## చిన్నారుల కూచిపూడి ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి

## భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కళాకారులను తీర్చిదిద్దడమే లక్ష్యం

**నీలగిరి వార్త**

ఐబి తాండూర్‌లోని సురభి ఫంక్షన్ హాల్‌లో నర్తనరేఖ నాట్యక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక సంబరాలు అట్టహాసంగా జరిగాయి. నాట్యాచారిణి గట్టు రేఖ ఆధ్వర్యంలో గత 30 రోజులుగా విద్యా భారతి హైస్కూల్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌కు ఘన ముగింపు పలుకుతూ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ శిక్షణా శిబిరంలో దాదాపు 150 మందికి పైగా చిన్నారులు పాల్గొనగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 50 మందికి పైగా విద్యార్థులకు కూచిపూడి నృత్యంలో ప్రత్యేక శిక్షణ అందించారు. గత నెల రోజులుగా నేర్చుకున్న నృత్య నైపుణ్యాలను విద్యార్థులు వేదికపై ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యా భారతి సంస్థల చైర్మన్ ఆగం రావు, ఎస్సై సౌజన్య, చందు, డ్యాన్స్ మాస్టర్ లక్ష్మణ్, రమేష్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు చైర్మన్ ఆగం రావు, రమా మేడం ఆధ్వర్యంలో నటరాజ స్వామి పూజ, రంగస్థల పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాట్యాచారిణి గట్టు రేఖ మాట్లాడుతూ, తాండూర్ ప్రజలు ఇలాగే సహకరిస్తే మరింత మంది శిష్యులను తీర్చిదిద్ది జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేస్తానని తెలిపారు. సమ్మర్ క్యాంప్ నిర్వహణకు విద్యా భారతి హైస్కూల్‌ను, విద్యార్థుల ప్రదర్శనల కోసం సురభి ఫంక్షన్ హాల్‌ను అందించిన విద్యా భారతి సంస్థల చైర్మన్ ఆగం రావుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# వైస్సార్సీపీ ఆధ్వర్యంలో 'వెన్నుపోటు రెండేళ్ళు' పోస్టర్ల ఆవిష్కరణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేసి వెన్నుపోటు పొడిచిందో వివరించడానికి వైస్సార్సీపీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా బుధవారం కొవ్వూరు నియోజకవర్గంలో వైస్సార్సీపీ ఇంచార్జి తలారి వెంకటరావు ఆధ్వర్యంలో 'వెన్నుపోటు రెండేళ్ళు' పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నాయకులతో కలిసి నిర్వహించారు. ?ఈ సందర్భంగా వైస్సార్సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకటరావు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని తీవ్రంగా విమర్శించారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన కేవలం 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి సరికొత్త చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. కులం, మతం, వర్గం మరియు పార్టీలకతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలను చేరవేర్చిన ఘనత వైఎస్ జగన్ గారికే దక్కుతుందని వారు కొనియాడారు. ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా నిరుద్యోగ భృతి, పెన్షన్ల పెంపు, ఉద్యోగాల కల్పన వంటి కీలకమైన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. అంతేకాకుండా డీఎస్సీ మరియు స్పోర్ట్స్ కోటా భర్తీ ప్రక్రియల్లో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని



మండిపడ్డారు. ?ఈ ప్రజావ్యతిరేక ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఎండగట్టడానికి రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు ప్రకటించారు. ఈ నెల 4, 5 తేదీల్లో తాళ్లపూడి, చాగల్లు మండలాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నామని, అలాగే ఈ నెల 12వ తేదీన కొవ్వూరు నియోజకవర్గ కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీని చేపట్టబోతున్నామని వైస్సార్సీపీ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు సుంకర సత్యనారాయణ, ఉప్పులూరి సూరిబాబు, వెంపాటి సురేష్, కంటమణి రమేష్ బాబు, రుత్తల భాస్కరరావు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పేద కుటుంబానికి సాయం.

**కమాన్ పూర్ నీలగిరి వార్త జూన్ 3.**


కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరిపల్లె పేద కుటుంబానికి సుందరం ఫౌండేషన్ ద్వారా సాయం అందించారు. ఇటీవల దాసరి అన్నపూర్ణ దాదాపు వారం రోజుల క్రితం వడదెబ్బ తగిలి అనారోగ్యంతో మరణించిన వార్త బోగే రమేష్ ద్వారా సమాచారం అందుకున్న బోనాల వెంకటస్వామి ఫౌండేషన్ సభ్యులను పంపి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో దాసరి బ్రహ్మయ్య,దాసరి సందీప్, తనుశ్రీ, కృష్ణ, కవిత, రాజ్ కుమార్, ప్రణయ్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండే తిరుపతి, ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# జడ్చర్ల-కోదాడ హైవే పై ఘోర రోడ్డు ప్రమాదం

**నీలగిరి వార్త**

మండల పరిధిలోలోని ఎర్రగుంట పల్లి గ్రామ శివారులో బుధవారం తెల్లవారుజామున జడ్చర్ల --కోదాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని ఎస్ఐ బాలకృష్ణ మీడియా కు తెలిపారు. ఈ సంఘటన పై బాధితుడి భార్య చిట్టికొండ పద్మ పిర్యాదు మేరకు ఆమె భర్త చిట్టికొండ ఎల్లయ్య(35) కుమారుడు మల్లేష్ మరియు ఇతరులతో కలిసి మూడు డీసీఎం వాహనాలులో గొర్రెలను మేతల కొరకు తీసుకెళ్తున్న సమయంలో ఎర్రకుంట పల్లి వద్ద ఒక వాహనపు చక్రం పంచర్ కావడంతో దానిని మరొక వాహనపు లైట్లతో బాగు చేస్తున్న క్రమంలో బాధిత రైతుకు చెందిన మూడవ డీసీఎం వాహనం వెనుక నుండి అతివేగంగా దికొట్టడంతో ఎల్లయ్య అనే గోర్రేళ్ల కాపరి అక్కడికక్కడే మృతి చెందారు. గొర్రెలతో నిండుగా ఉన్న డీసీఎం వాహనాలు వరుసగా డికొట్టుకోవడంతో పల్టీలు కొట్టడంతో వాహనాలలోని గొర్రెలు సుమారుగా 200 చనిపోయినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందిన మేకలు మరియు గొర్రెలకు వెటర్నరీ వైద్యులచే పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ ఘటన పట్ల స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐల్లయ్య, గొర్రెలు, మేకల కార్పొరేషన్ చైర్మన్ సరిత ఘటన వద్ద చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి ఆర్థిక సహాయం ప్రకటించారు.



# గ్రేటర్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వండి






**అక్రెడిటేషన్ తో సంబంధం లేకుండా ఇవ్వాలి**

**ముఖ్యమంత్రికి జీహెచ్ జే సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)జూన్ 03:**

సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ ప్రకారం అన్ని కేటగిరీల్లోని జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నా.. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీంకోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం లేదా సభ్యులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. అక్రెడిటేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇవ్వాలని, జర్నలిస్టుల్లో వివక్ష చూపొద్దని సమావేశం కోరింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న అన్ని కేటగిరీల జర్నలిస్టులకు 200 చ. గ స్థలాన్ని ఫ్యూచర్ సిటీలో కేటాయించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సొసైటీలో సభ్యత్వం తీసుకున్న 1350 మంది గ్రేటర్ జర్నలిస్టులు 18 ఏళ్ళుగా ఇంటి జాగల కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, కనీసం ఈ ప్రభుత్వం అయినా ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇప్పటికే ఎంతోమంది జర్నలిస్టులు స్థలం పొందకుండానే చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని, మొన్న జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ఎటువంటి నిర్ణయం లేదని, నిన్న జరుపుకున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ళస్థలాల మాటే లేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును పక్కన పెట్టి ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు.

మద్దతు ప్రకటించిన కోదండరాంసొసైటీ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అనివార్యకారణాల వల్ల హాజరుకాలేకపోయారు. దీంతో ఆయన ఫోన్ ద్వారా తన సందేశాన్ని సమావేశానికి వినిపించారు. గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి తన మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రితో మాట్లాడి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చేవిధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సమావేశానికి రావాల్సిన రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్ కుమార్ యాదవ్ కూడా అత్యవసర పని వల్ల రాలేకపోయారు. ఆయన కూడా సొసైటీ సమావేశానికి మద్దతు తెలియజేశారు. అంతకు ముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నైశిదం సత్యనారాయణ మూర్తి, తెలంగాణ జనసమితి గ్రేటర్ బీసీ సెల్ అధ్యక్షుడు జశ్వంత్,సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# డేవిడ్ రెడ్డి సినిమా టైటిల్ తొలగించాలి.

**హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి (సతీష్)**



" డేవిడ్ రెడ్డి" తో పెట్టిన సినిమా టైటిల్ ను తొలగించాలని హైందవ రెడ్డి సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు .రెడ్డి సమాజాన్ని కించపరచే, మతపరమైన ప్రచారం చేసే విధంగా రూపొందుతున్న "డేవిడ్ రెడ్డి" అనే సినిమా టైటిల్‌ను తక్షణం తొలగించకపోతే హైందవ రెడ్డి సేన ఆధ్వర్యంలో ఈ సినిమాని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సినిమా టైటిల్ ద్వారా రెడ్డి సమాజం క్రైస్తవ మతంలోకి మారిందని, స్వాతంత్ర్య పూర్వకాలంలో రెడ్ల నుంచి మతం మారిన వారు స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించి, ఒక కల్పిత పాత్రను సృష్టించి క్రైస్తవ మత వ్యాప్తిని ప్రోత్సహించడానికి ఈ చిత్రాన్ని ఓ అస్త్రంగా ,ఒక పనిముట్టుగా ఉపయోగించాలని ఉద్దేశంతో ఉన్నట్టు స్పష్టమవుతుందన్నారు. . ఇలాంటి ప్రయత్నాల వల్ల రెడ్డి సమాజం యొక్క గౌరవాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని బలంగా గాయపడే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం హైందవ రెడ్డి సేన రెడ్డి సమాజం యొక్క ఆత్మగౌరవాన్ని, హిందూ సంస్కృతిని ఎలాంటి బాహ్య శక్తుల నుంచైనా కాపాడటానికి కట్టుబడి ఉందన్నారు.. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సినిమా టైటిల్‌ను తోలగించి, రెడ్డి సమాజం భావనలను గౌరవించాలని హైందవ రెడ్డి సేన డిమాండ్ చేస్తుందన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలి

**కరీంనగర్ జనసేన నేత కాసరాజు డిమాండ్**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మంత్రి పొన్నం ప్రభాకర్ కి లేదు.. జాతీయ పార్టీ గుర్తిపు పొందిన జనసేన పార్టీ ఎక్కడైనా పోటీ చేయొచ్చు ఎక్కడైనా మీట్టింగ్స్ పెట్టొచ్చు అన్నే విషయం పొన్నం కి తెలియకపోవడం విడురం అని అన్నారు. మీరు కరీంనగర్ వాస్తవ్యులు మరి హుస్నాబాద్ లో ఎందుకు పోటీ చేశారు అని ప్రశ్నించారు. రాబోయే రోజులలో తెలంగాణ ఎలక్షన్లలో జనసేన పార్టీ నుండి పోటీ చేస్తామని చెప్పడం జరిగింది.ఇంకో సారి విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు..



# కాంగ్రెస్ గూటికి హన్మాజీపేట ఉపసర్పంచ్ ఆవునూరి శంకరవ్వ మరో 50 మంది కార్యకర్తలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సంక్షేమ పాలనకు ఆకర్షితులై చేరికలు.. హన్మాజీపేటలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన జోష్**

**జిల్లాలో తుది దశకు వడ్ల కొనుగోళ్లు రాజకీయ స్వార్థం కోసమే దుష్ప్రచారం**

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట్ గ్రామంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నియోజకవర్గంలో చేపడుతున్న ప్రగతి పనులు, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ స్థానిక బస్టాండ్ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవునూరి శంకరవ్వ శంకరయ్య ఆధ్వర్యంలో వార్డు సభ్యులు ఆవునూరి కార్తీక్, కోడం రవి, గొర్రె నర్సవ్వ తో పాటు సుమారు 50 మంది ముఖ్య కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో ఉప సర్పంచ్ దంపతులు అధికారికంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలతో హన్మాజీపేట గ్రామంలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన జోష్ నెలకొంది. ?అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు, నియోజకవర్గంలో తాము చేపడుతున్న నిరంతర అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక గ్రామాల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున వలసలు వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దడమే తన ఆశయమని, అందుకోసం రాజకీయాలకు అతీతంగా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. హన్మాజీపేట గ్రామ ప్రగతికి, మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని, అంతర్గత సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.?ఇదే సమయంలో జిల్లాలోని రైతాంగ సమస్యలపై ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే వడ్ల కొనుగోళ్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఐకేపీ కేంద్రాల ద్వారా పారదర్శకంగా ప్రక్రియ సాగుతోందని చెప్పారు. అయితే, కొందరు వ్యక్తులు తమ రాజకీయ స్వార్థం కోసం, ఉనికిని చాటుకోవడం కోసం సామాజిక మాధ్యమాల్లో, బయట వడ్ల కొనుగోళ్లపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను, పుకార్లను రైతులు, ప్రజలు ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ?పార్టీని నమ్ముకుని వచ్చిన ఉపసర్పంచ్‌తో పాటు











ప్రతి ఒక్క ప్రజాప్రతినిధికి, కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని, అందరినీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సామ తిరుపతిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీగల ఎల్లయ్య గౌడ్, డివిజన్ ఆత్మ కమిటీ మెంబర్ చెన్నాడి శ్యామల, జిల్లా డిసిసి కార్యదర్శి వకుళభరణం శ్రీనివాస్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, పార్టీ మండల నాయకులు చెన్నాడి గోవర్ధన్ రెడ్డి చిలక ప్రభాకర్, మర్రిపల్లి మల్లేశం ప్రజాప్రతినిధులు హన్మాజీపేట గ్రామ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 49 వ డివిజన్ లో చీరల పంపిణి

**కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థ49 డివిజన్ కార్పోరేటర్ అన్నం లక్ష్మీ ప్రకాష్ చేతుల మీదుగా బుధవారం రోజు న మన సనాతన ధర్మం సేవా సమితి డివిజన్ కార్యాలయం వద్ద మహిళలకు చీరల పంపిణి కార్యక్రమం జరిగింది. 49వ డివిజన్లో ఓటు హక్కు , ఆధార్ కార్డు రేషన్ కార్డు ఉండి దారిద్ర రేఖకు దిగువన ఉన్న అర్హులైన పేదవారికి ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ తో , ఆర్ పి గాయత్రి, వార్డ్ ఆఫీసర్ మెండే శిరీష, డివిజన్ ప్రజలు విజయలక్ష్మి శారద ,మమత, కవిత, సులోచన సౌజన్య ,స్వరూప ,లావణ్య తో పాటు బిజెపి కార్యకర్తలు లంబు సుధాకర్ రెడ్డి గాదగోని రమేష్ భూమ్ రావు, నల్మచు సంతోష్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి తల్లి బుచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మాజీ ఎంపీపీ గంగం స్వరూప-మహేష్, మంచే రాజేశం, దయ్యాల కమలాకర్, దయ్యాల నారాయణ, పెద్దులు, కంటే రెడ్డి, ఉప్పులుటి గణేష్, చెప్యాల గణేష్, నరసయ్య, నాగులపల్లి రవి, మణిదీప్, తిరుపతి, గంగం రాజిరెడ్డి, నారాయణ, లక్ష్మణ్, సత్తయ్య, గంగాధర్ తదితరులు ఉన్నారు.



# సంఘ భవన నిర్మాణం గురించి సమీక్ష సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (అలుమ్ని అసోసియేషన్) అత్యవసర సమావేశం సంఘ అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు అధ్యక్షతన బుధవారం రోజున నిర్వహించబడింది.సమావేశం ప్రారంభానికి ముందు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సీనియర్ పూర్వ విద్యార్థి, అసిస్టెంట్ ఇంజనీర్ గా సేవలందించిన తక్కళ్లపల్లి కొండల్ రావు 25-05-2026న మరణించడంతో, సమావేశంలో సభ్యులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.అనంతరం అలుమ్ని అసోసియేషన్ భవనం (ూశ్రీబఎఅఱ దీబఱశ్రీసఱఅస్ర) నిర్మాణ పనుల పురోగతి, భూమి పూజ కార్యక్రమం నిర్వహణ, నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు, సభ్యుల సహకారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సమావేశం నిర్ణయించింది.అదేవిధంగా, పూర్వ విద్యార్థుల మధ్య మరింత సమన్వయం పెంపొందించడం, సంఘ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం మరియు భవిష్యత్ కార్యాచరణపై కూడా సభ్యులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం కోశాధికారి ఆనంద్, సీనియర్ నాయకులు టీవిన్ స్వామి, ఎం. ప్రకాష్ , బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి , ఇమ్మడి శ్రీనివాస్ రావు, ఉమేందర్ , సుధాకర్ రావు , వెంకటస్వామి , ధర్మ శ్రీనివాస్ రెడ్డి, శశి తదితరులు పాల్గొని తమ విలువైన సూచనలు అందించారు.



# నిబంధనల మేరకు నిర్మాణాలు పూర్తిచేస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల మంజూరు.

## జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగర పరిధిలో నిర్మించిన భవనాలకు సంబంధించిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల మంజూరులో నిబంధనలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి బుధవారం ఖాజీపేటలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సమీపంతో పాటు కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిర్మించిన పలు భవన సముదాయాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భవన యజమానులు సమర్పించిన పత్రాలను పరిశీలించడంతో పాటు, నిర్మాణాలకు సంబంధించిన కొలతలు, సెట్‌బ్యాక్‌లు, పార్కింగ్ సౌకర్యాలు ఇతర సాంకేతిక ప్రమాణాలను స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు, భవన నిర్మాణ అనుమతి షరతులు మరియు సాంకేతిక ప్రమాణాలను పూర్తిస్థాయిలో పాటించిన భవనాలకే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయబడతాయని స్పష్టం చేశారు. ప్రజల భద్రత, నగర ప్రణాళికాబద్ధ అభివృద్ధి దృష్ట్యా ప్రతి నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు.దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించిన అనంతరమే తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. భవన యజమానులు నిర్మాణాల సమయంలో అనుమతులకు అనుగుణంగా పనులు చేపట్టి నగరాభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ పరిశీలనలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



# దొంగతనాల నియంత్రణకే కార్డెన్ సర్చ్.

## గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు.

కమాన్ పూర్ నీలగిరి వార్త జూన్ 3.

దొంగతనాల నియంత్రణకే గ్రామాల్లో కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరుగుతుందని గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోరఝ ఆదేశాల మేరకు కమాన్ ఐదు కార్లు మరియు రెండు ఆటో లను స్వాధీన పరుచుకున్నారు. అనంతఐ ప్రసాడాలని సూచించారు. అలాగే ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ 2 సిఐ లింగమూర్తి కమాన్ పూర్ ఎ ఎస్ఐ రహీం హెడ్ కానిస్టేబుల్ బాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ఉద్యోగుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉద్యోగులు సామాజిక బాధ్యతను చాటుతూ కళాశాల ఎదురుగా ఉన్న బస్టాండ్ వద్ద ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. మండుతున్న ఎండల కారణంగా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘం నాయకులు శ్రీపతి ఐలయ్య మాట్లాడుతూ, ప్రస్తుత వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చడంతో పాటు వారికి కొంత ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సుశీల్, రవీందర్, ప్రకాష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ సైబర్ పోలీస్ స్టేషన్ డిఎస్పీగా వెంకటరమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ సైబర్ పోలీస్ స్టేషన్ నూతన డి.ఎస్పీ గా నియమించబడిన యం. వెంకటరమణ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల్లో సైబర్ నేరాలపై మరింత అవగహన కల్పించాలని సీపీ పేర్కొన్నారు. గతంలో ఇక్కడ సైబర్ క్రైమ్ డి. ఎస్పీగా పనిచేసిన కె. గిరికుమార్ మహబూబ్నగర్ సైబర్ క్రైమ్ డిఎస్పీగా బదిలీ అయ్యారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.

## స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారు.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

బుధవారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ 6వ వార్డు మెంబర్ ఎర్ర సృజన కర్ణాకర్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.



# ఎనుమాముల మార్కెట్ కమిటీ పాలకవర్గం వర్గం బాధ్యతల స్వీకరణ.

## నూతన పాలకవర్గం ఎదుట పెను సవాళ్లు.

## వ్యవసాయం మార్కెట్లో జోరుగా జీరో దందా.

## ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నత్త నడకన నిర్మాణ పనులు.

## కూరగాయల మార్కెట్లో బినామీల హవ.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్‌గా ప్రియాంక, వైస్ చైర్మన్ గా జనార్దన్, డైరెక్టర్లు దుగ్యాల గోపాల్ రావు, గజ్జలశ్యామ్ సుందర్ బుధవారం పదవీ బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నూతన కమిటీ ని మంగళవారం ప్రకటించగా బుధవారం మార్కెట్ చైర్మన్ ఛాంబర్ లో బాధ్యత లు స్వీకరించారు.సభ్యులుగా గాదరబోయిన రాజు, కందుకూరి పూర్ణచందర్,చల్లా వాసుదేవ రెడ్డి, గొడుగు బిక్షపతి,బాదావత్ నర్సింహా నాయక్,ఆకుల రుద్ర ప్రసాద్,బొడ్డు ప్రదీప్, కత్తి సంపత్,మహమ్మద్ సాబీరా అచ్చ నాగరాజు,దుగ్యాల గోపాల్ రావు, గజ్జెల శ్యామ్ సుందర్ డిస్ట్రిక్ట్ డి ఎం ఓ,పి ఏ సి ఎస్ చైర్మన్ హాసన్పర్తి,సహాయ సంచాలకులు అగ్రికల్చర్, నాగర మేయర్ 18 మందితో కూడిన కమిటీ ని ప్రభుత్వం నియమించింది.ఇందులో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేశం చైర్మన్, వైస్ చైర్మన్, ఇద్దరు సభ్యులతో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమం లో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సిబ్బంది తదితరులు కమిటీ కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు (రిటైర్డ్ ఐపీఎస్) కూడా చైర్మన్ ఏనుగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే వరంగల్ జిల్లా కలెక్టర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ కమిటి మెంబర్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రారెడ్డి (కమిటీ కన్వీనర్), ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అడ్మిన్ కమిటీ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి పనులు, వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతుల మెరుగుదలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.






Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

### పరకాల మహిళా డైరీలో ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలి

### సంగెం మండలంలోని పలు గ్రామాల్లో మహిళా సమైక్య భవనం లకు శంకుస్థాపన చేసిన.

### ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం సంగెం మండలం మొండ్రాయి గ్రామం కేకే ఫంక్షన్ హాల్ యందు మొండ్రాయి,గొల్లపల్లి, బాలు నాయక్ తండ, ముమ్మిడివరం, వంజరపల్లి మరియు తిమ్మాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల యందు తిమ్మాపురం, గాంధీనగర్, నర్సానగర్, కొత్తగూడెం గ్రామాలలో నిర్మించనున్న మహిళా సమైక్య భవనం లకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు విరివిరిగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని,కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.గ్రామాల్లో నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనాలు మహిళల అభివృద్ధికి, సాధికారతకు కేంద్రాలుగా నిలుస్తాయి. స్వయం సహాయక సంఘాల సమావేశాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఉపాధి కార్యక్రమాల నిర్వహణకు ఈ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు.దేశానికి వెన్నెముక మహిళా సోదరీమణులే అని,మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది అన్నారు.ప్రతి మహిళ స్వయం సమృద్ధిగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి దేశానికి ఆదర్శంగా నిలవాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు కాకతీయ మెగా టెక్స్టైల్



పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే సమాజం మరింత శక్తివంతంగా తయారవుతుందని అన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పరిమితిని రూ 5 లక్షల నుండి 10 వరకు పెంచి, బ్యాంకు రుణాల వడ్డీని ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు. మహిళలకు ఉచితబస్ ప్రయాణం, పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి, రైస్ మిల్లులు, మహిళా శక్తి సూపర్ బజార్లు, వి హబ్ సెంటర్ ,మహిళా ఉత్పత్తుల మార్కెటింగ్కు అనుగుణంగా ఆధునిక వసతులతో గ్రామ మహిళా భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.పరకాల మహిళా డైరీ ఏర్పాటు మహిళలపై పూర్తి నమ్మకంతో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మహిళా భాగస్వామ్యం కావాలని కోరారు.రేవంత్ అన్న నాయకత్వంలో మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూ వంటగ్యాస్,సన్న బియ్యం, హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జెస్ పెంపు,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ఏకకాల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 03,( ప్రజాక్రాంతి )**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిపి ప్లాస్టిక్ వాడకంపై అవగాహనకు గుడ్డ సంచులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర హానిజరుగుతున్నదని భూమి, నీరు కలుషితమవుతూ జీవులు ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను అనుసరించాలని సూచించారు.పర్యావరణాన్ని రక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, సిపిఓ జవహర్, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాలో నేటి నుంచి గ్రామ, వార్డు సభలు.

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 04, నీలగిరి వార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలో గ్రామ, వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి బుధవారం ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ లలోని వార్డులలో నిర్వహించనున్న సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. సభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి కుటుంబం మొక్కలు నాటేలా అవగాహన కల్పించాలని సూచించారు. రహదారుల చుట్టు పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటాలని తెలిపారు. మురుగుకాల్వలు పరిశుభ్రం చేయుట, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఇండ్ల నుండి వచ్చే మురుగునీరు రోడ్లపైకి వెళ్లకుండా కమ్యూనిటి, వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టాలని ఆదే శించారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. గ్రామసభలలో మహిళల రక్షణ, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రానున్న వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, భారీ అకాల వర్షాల వల్ల వాగులు వంకలు పొంగితే తీసుకోవాల్సిన రక్షణ చర్యలు ప్రజలను తరలించేందుకు అవగహన కల్పించాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని, రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఎన్ లినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో



పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పంటల అవశేషాలు కాల్చొద్దని దాని వల్ల భూమిలో ఉన్న పోషకాలు చనిపోతాయని కలియ దున్నడం వల్ల భూమికి బలం పెరుగుతుందని తెలిపారు. ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు మండల, డివిజన్ స్థాయి అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్ట రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో పోలీస్ అధికారులు పాల్గొనాలని ప్రకృతి వైపరీత్యాలు, వర్షాలు, పిడుగుల వల్ల తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. 10వ తేదీన జరుగనున్న ప్రతి గ్రామసభలో అరైవ్ ఎలైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రహదారి సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 12వ తేదీన డ్రగ్స్ మహమ్మారిపై జరుగనున్న సభలలో ప్రజలకు అవగహన కల్పించాలని సూచించారు. నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే పిడి యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. సీజన్ కు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్,వ్యవసాయ అధికారి బాబురావు, డిఆర్డీఓ బాలకృష్ణ, విద్యుత్, విద్య, ప్రణాళిక, తదితర శాఖల అధికారులతో పాటు అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు,

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 03,నీలగిరి వార్త**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 5న నిర్వహించనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిపి ప్లాస్టిక్ వాడకంపై అవగాహనకు గుడ్డ సంచులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర హానిజరుగుతున్నదని భూమి, నీరు కలుషితమవుతూ జీవులు ప్రమాదంలో పడుతున్నాయని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను అనుసరించాలని సూచించారు.పర్యావరణాన్ని రక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, సిపిఓ జవహర్, డీఈఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఓటర్ జాబితా సవరణ పకడ్బాందిగా నిర్వహించాలి.

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 03నీలగిరి వార్త**

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ప్రత్యేక ఓటరు సవరణపై బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా 01 అక్టోబర్ 2026 ను అర్హత తేదీగా నిర్ణయించి షెడ్యూల్ విడుదల చేశారని అప్పటి వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా 25 జూన్ నుండి 24 జూలై వరకు బూతు స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తారని, బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఓటర్లు తమ వివరాలను సరిచూసుకోవాలని ఏవైనా పొరపాటు ఉంటే బూతు స్థాయి అధికారులకు తెలియ చేయాలని తెలిపారు. బూతు స్థాయి అధికారి ప్రతి ఇంటిని తప్పంకుండా మూడు సార్లు సందర్శించాలని తెలిపారు. ఓటర్లు ఆన్లైన్ ద్వారా అవసరమైన ఫారాలు డౌన్లోడ్ చేసుకుని సమర్పించవచ్చని, బూతు స్థాయి అధికారులు ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.జూలై 31 న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, తదుపరి 31జులై నుండి 30 ఆగస్టు వరకు అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌లు స్వీకరించాలని తెలిపారు. కొత్త ఓటర్లు నమోదు కావడానికి ఫారం-6, వివరాల సవరణ లేదా మార్పుల కోసం ఫారం-8 లో దరఖాస్తు చేయాలని తెలిపారు. వచ్చిన అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు పరిశీలించిన అనంతరం తుది ఓటరు జాబితా 01 అక్టోబర్ 2026 న ప్రచురించబడుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హత గల ఓటర్లు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో పాల్గొని, తమ ఓటు హక్కు నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బందోబస్తు లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని మండలాల తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమానికి విశేష స్పందన

### ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రుల ఆసక్తి

### ఎంపీపీఎస్ తూప్రాన్‌కు పిల్లలను పంపిస్తామని హామీ

**తూప్రాన్ జూన్ 3 నీలగిరి వార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను ప్రజలకు చేరవేసి, విద్యార్థుల నమోదు పెంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న “బడి బాట” కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎంపీపీఎస్ తూప్రాన్ ఉపాధ్యాయ బృందం ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఇళ్లను సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యా విధానం, ప్రత్యేకతలను వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించినట్లు తెలిపారు. చిన్నారుల కోసం ప్రత్యేక తరగతి గదిని ఏర్పాటు చేసి, కూర్చునేందుకు కుర్చీలు, రాయడానికి డెస్కులు, ఆటపాటల ద్వారా నేర్చుకునేందుకు వివిధ రకాల ఆట వస్తువులు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఇంగ్లీష్ మాధ్యమంలో బోధన జరుగుతోందని, అనుభవజ్ఞులైన ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ ప్రతిరోజూ హోంవర్క్ ఇచ్చి, వారి అభ్యాస పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. బట్టీ పద్ధతికి బదులుగా అర్థవంతమైన బోధనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో విద్యార్థుల అభ్యాసంపైనే దృష్టి కేంద్రీకరిస్తారని తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు, యువకులు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎంపీపీఎస్ తూప్రాన్ పాఠశాలలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరిగిందని, పాఠశాల నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత కూడా వారు క్రమబద్ధంగా హోంవర్క్ పూర్తి చేసి చదువుకుంటున్నారని పేర్కొన్నారు. పాఠశాలలో ఫ్యాన్లు, డెస్కులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు వంటి



మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రతి రోజు సాయంత్రం ప్రధానోపాధ్యాయులు స్వయంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని చెప్పారు. అలాగే ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశాల్లో విద్యార్థుల పురోగతి, పాఠశాల అభివృద్ధిపై చర్చలు జరుగు తున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఏఐ (AI) ఆధారిత కంప్యూటర్ శిక్షణ కూడా అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందిందని, తమ వార్డులోని పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్, ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీవాణి, మౌనిక, స్కావెంజర్ యాదగిరి, తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డుల (స్టడీ టూర్)సందర్శనలో వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ స్టడీ టూర్ కార్యక్రమశీ లో భాగంగా వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి మార్కెట్ యార్డులను,ఆయా ప్రాంతాల్లో పండించే పంటలను సందర్శించడానికి వెళ్లడం జరిగింది. వెళ్ళిన వారిలో వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు కత్తి కనకయ్య, ఖమ్మం గణేష్, పాలకుర్తి పరశురాం, చెరుకు శంకర్, మానుపాటి పరుశురాం తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ సుడిగేపు పరశురాం తండ్రి సుడిగేపు భూమయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు గంగం మహేష్, మంచే రాజేశం, దయ్యాల కమలాకర్, దయ్యాల నారాయణ, పెద్దులు, కంటే రెడ్డి, ఉప్పులుటి గణేష్, చెప్యాల గణేష్, నరసయ్య, నాగులపల్లి రవి, మణిదీప్, తిరుపతి, గంగం రాజిరెడ్డి, నారాయణ, లక్ష్మణ్, సత్తయ్య, గంగాధర్ తదితరులు ఉన్నారు.







# అనంతపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామ సభనివేదిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ముఖ్య అతిథిగా సర్పంచ్ చిలుక బాబు కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది.

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుక బాబు ఉప సర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్ కుమార్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ అయితం వైష్ణవి వార్డు సభ్యులు అంజన్న ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రేమ్ సాగర్ రెడ్డి ఉపాధ్యాయులు పి. శ్రీనివాసాచారి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో గ్రామ సభను నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్ (కాపీలు), ఉచిత మధ్యాహ్న భోజనం, రాగి జావ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు







# యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలి.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**పోలీస్ అమరవీరుల స్మారకార్థం నిర్వహిస్తున్న గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన చల్మెడ**

**వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. పోలీస్ అమరవీరుల స్మారకార్థం రాజన్న ప్రీమియర్ లీగ్ సీజన్-8 గ్రేస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్ సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, రేగుల రాజేశం, కమలాకర్ రెడ్డి, మంత సందీప్, పబ్బ మహేష్, సంతోష్, శేఖర్, అనిల్ టోర్నమెంట్ నిర్వాహకులు పిల్లి నిఖిల్, మర్రిశెట్టి రాజు, నవీన్, జక్కని శేఖర్ తదితరులు ఉన్నారు.







# కామారెడ్డిలో రైతు కూలి సంఘం రాష్ట్ర మహాసభల గోడప్రతుల ఆవిష్కరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డిలో రైతు కూలి సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల జూన్ 09,10, తేదీలలో హైదరాబాద్లో కాచిగూడలోని తుల్జా భవన్ లో జరిగే రైతు కూలి సంఘం మహాసభల గోడప్రతులను ఆవిష్కరించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పిరంగి రాజేశ్వర్. ఈ సందర్భంగా ఫిరంగి రాజేశ్వర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదులకు తలవంచి భారతదేశ సంపదను దోచి పెడుతున్న పలకవర్గాల కుట్రల్ని వ్యతిరేకిద్దాం, అడవులు, భూములు, ఖనిజాలు, నీరు, గుట్టలు, కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం, ఇసుక మాఫియాను తక్షణమే నిలిపివేయాలి, వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగ పోరాటాలు చేద్దాం రైతు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు అందజేయాలి. రైతులకు వర్షాకాల పంటలకు విత్తనాలు, ఎరువులు క్రిమి సంహారక మందులు కూడ సకాలంలో అందుబాటులో ఉంచాలి, కౌలు రైతులను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. కూలీ రైతు కుటుంబాలను మరియు భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వభూములను గుర్తించి వారికి భూములు పంపిని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొత్తపల్లి మల్లన్న, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరామ్, బీఎస్పీ రాష్ట్రనాయకులు ఎర్ర శివరాజు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, రైతులు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం జిల్లా కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిక్షణ శిబిరంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 250 మంది పార్టీ ప్రతినిధులు, పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రతినిధుల నమోదు ప్రక్రియ నిర్వహించగా, అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జాతీయ నాయకులు మురలీధర్ రావు కి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శాలువాతో ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో శిక్షణ శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాకుండా జాతీయ పునర్నిర్మాణానికి అంకితమైన ఉద్యమంగా ఎదిగిందని పేర్కొన్నారు. సిద్ధాంతాలు, విలువలు, క్రమశిక్షణ, సేవా భావం ఆధారంగా పార్టీ కార్యకర్తలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. బిజెపి చరిత్ర, వికాసం, సిద్ధాంతాలపై సమగ్ర అవగాహన ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై విశిష్ట స్థానాన్ని సంపాదించిందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. దేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అర్థం చేసుకొని ప్రజలకు సరైన దిశానిర్దేశం చేయగల నాయకత్వాన్ని కార్యకర్తలు పెంపొందించుకోవాలని సూచించారు.జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి శిక్షణా తరగతులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ శిబిరం ఉపయోగపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని తెలిపారు ఈ రెండు రోజుల శిబిరంలో బిజెపి సిద్ధాంతం, పార్టీ చరిత్ర మరియు వికాసం, భారత రాజకీయ పరిస్థితులు, సంస్థాగత నిర్మాణం, కార్యకర్తల బాధ్యతలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సోషల్ మీడియా వినియోగం, సమర్థవంతమైన ప్రజా సంబంధాలు, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై వివిధ రంగాల నిపుణులు మరియు పార్టీ సీనియర్ నాయకులు శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు





మాజీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప రామకృష్ణ జిల్లా ఇన్చార్జి గంగాడి మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలు సిరికొండ శ్రీనివాస్ మరియు కరెడ్ల మధుకర్ బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్ర మహేష్ మరియు లింగంపల్లి శంకర్ మరియు అల్లాడి రమేష్ మరియు కుమ్మరి శంకర్ బిజెపి రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి చంటి మహేష్ కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ మరియు దశరథం రెడ్డి జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మరియు మండల పదాధికారులు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఈఓ మల్లిఖార్జున్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా నూతన విద్యాశాఖాధికారి గా బాధ్యతలు స్వీకరించిన ఎల్. మల్లిఖార్జున్ బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి, పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన డీఈఓ పేర్కొన్నారు. అదేవిధంగా, జిల్లా నుండి బదిలీపై వెళ్తున్న మాజీ విద్యాశాఖాధికారి రాజును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లాలో ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కామారెడ్డి పట్టణంలోని 49 వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని 49 వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వార్డుల వారిగా సమస్యల జాబితా రూపొందించి బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ పర్వతాలు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో అన్ని వార్డులలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ముఖ్యంగా శానిటైజేషన్ సమస్య అన్ని వార్డులలో ఉందని, చాలా వార్డుల్లో నూతనంగా సిసి రోడ్డులు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వరద నీరు ఇబ్బంది లేకుండా చూడాలని, ఇంతే కాకుండా వార్డుల వారిగా సమస్యలు అన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళమని అన్నారు. వాటిని సాధ్యమైనంత తొందర పరిష్కరించి గత వర్షాకాలం ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్ద డ్రైనేజీలను ముందు చూపుతో మట్టి తీయిస్తే వరద నీరు రోడ్ల పైకి రాకుండా ఉంటుందని తక్షణమే ఆ దిశగా చర్యలు చేపట్టాలని వాటికి బీజేపీ కౌన్సిలర్లము పూర్తి సహకారం అధిస్తామని అన్నారు.



# మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల నియంత్రణ చర్యలపై సమీక్షించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించిన ఎస్పీ బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సస్పెక్టుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి, నేరాల నియంత్రణ కోసం గస్తీ, పేట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని వ్యక్తులు, సంఘటనలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై ముందస్తు సమాచారం సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమాచారం ఆధారంగా నేరాలను ముందుగానే అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

హోంగార్డు నుంచి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరూ ఒకే విధమైన ఆలోచనా విధానం, సమన్వయం మరియు బాధ్యతతో పనిచేయాలని ఎస్పీ గారు సూచించారు. ప్రతి విషయాన్ని మొదటిసారే క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యానికి తావివ్వకూడదని పేర్కొన్నారు. నిర్లక్ష్యం కారణంగా సమయం వృథా కావడంతో పాటు పనితీరు ప్రభావితమవుతుందని, అందువల్ల అప్పగించిన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. డయల్-100 కాల్స్ అందిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో కామారెడ్డి--సిరిసిల్ల రాష్ట్ర రహదారి ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రమాద ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి నివారణ చర్యలు అమలు చేయాలని సూచించారు. సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు, పోలీస్ సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందుతూ నేరాల నివారణలో చురుకైన పాత్ర పోషించాలని ఆదేశించారు. అదేవిధంగా సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా యువతకు సైబర్ భద్రత, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు.



# కొత్తపల్లిలో విద్యుత్ కష్టాలకు చెక్..

## ఏళ్ల తరబడి సమస్యకు శాశ్వత పరిష్కారం -- 25 కేవీ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

## సర్పంచ్ ఆకుల వెంకటేష్ చొరవ.. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ

**నీలగిరి వార్త::తాండూర్**

కొత్తపల్లి గ్రామంలో చాలా రోజులుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్య తీవ్రంగా ఉందని సర్పంచ్ ఆకుల వెంకటేష్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, విద్యుత్ ఏఈ జాన్ వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. ఆయన ఆదేశాల మేరకు సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ చంద్రయ్య, లైన్మెన్ సాయిరాం గ్రామానికి చేరుకుని 25 కేవీ సామర్థ్యం గల కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో చాలా కాలంగా కొనసాగుతున్న విద్యుత్ అంతరాయాలకు చెక్ పడింది. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించిన సర్పంచ్ ఆకుల వెంకటేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జంబోజుల ప్రవీణ్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా టూరిజం హబ్ గా మార్చడమే లక్ష్యం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా టూరిజం హబ్ గా మార్చడమే లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో తిప్పాపూర్ లో మూడవ బ్రిడ్జి స్లాబ్ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..

వారు మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయ సన్నిధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో , జిల్లా మంత్రుల సహకారంతో , జిల్లా అధికారుల సమన్వయంతో రాజన్న ఆలయంతో పాటు వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం అన్నారు..ఇప్పటికే 150 కోట్లు విడుదల చేసుకొని రాజన్న ఆలయ అభివృద్ధి పనులను శరవేయంగా కొనసాగుతున్నాయని అన్నారు.. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శిలాఫలకలకే పరిమితమై వారిచ్చిన వాగ్దానాలన్నీ నీటి మూటలు అయ్యాయని అన్నారు.. 2015 లో మూడో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు చేయడం మరిచిపోయారని ఎద్దేవ చేశారు.. కనీసం భూసేకరణ చేయకుండా వారు కేవలం వారు ప్రజలను మభ్య పెట్టారని అన్నారు..

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడో బ్రిడ్జి భూసేకరణ కోసం 6 కోట్ల 97 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు... గత ప్రభుత్వం హయంలో వారు కేవలం ఓట్లు దండుకోవడానికి మాత్రమే శిలాఫలకాలు వేశారని అభివృద్ధి చేయడానికి ఏమాత్రం కాదన్నారు..దానికి సజీవ సాక్షాలుగా తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులకు భూసేకరణ చేయకుండా కేవలం శిలాఫలకాలే వేశారని తెలిపారు.. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజా ప్రభుత్వంలో భూసేకరణకు నిధులు విడుదల చేసి భూ సేకరణ చేయడం జరిగిందన్నారు... ఇప్పటికి ప్రాజెక్టు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి అన్నారు.. రాజన్న ఆలయం ముందు నుంచి తిప్పాపూర్ బ్రిడ్జి వరకు 80 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని త్వరలోనే లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు..బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# భారతదేశంలో ఏకైక ప్లాటినం గుర్తింపు పొందిన ఈసీఎంఓ కేంద్రంగా యశోద ఆసుపత్రులు


## అంతర్జాతీయ ప్రమాణాల ఈసీఎంఓ సేవలు, అవయవ మార్పిడి చికిత్సలు, ఎయిర్ అంబులెన్స్ సదుపాయాలతో మరో ఘనత

**కరీంనగర్ జూన్ 3నీలగిరి వార్త:**

హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు, ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ (ఈఎల్ఎస్ఓ) నుంచి లైఫ్ సపోర్ట్ ఎక్సలెన్స్‌కు అత్యున్నత స్థాయి ప్లాటినం గుర్తింపును పొందాయి. ఈ గుర్తింపు పొందిన భారతదేశంలోని ఏకైక ఈసీఎంఓ (ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేషన్) కేంద్రంగా యశోద ఆసుపత్రుల నిలిచాయి. ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీకాంత్ మాట్లాడుతూ, రోగుల భద్రత, వైద్య నైపుణ్యం, అంతర్జాతీయ ప్రమాణాల అమలుపై ఆసుపత్రి నిరంతర కట్టుబాటుకు ఈ గుర్తింపు నిదర్శనమని తెలిపారు. అత్యంత క్లిష్టమైన ప్రాణాధార చికిత్సలలో ఒకటైన ఈసీఎంఓ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందిస్తున్నామని చెప్పారు. ప్లాటినం గుర్తింపు పొందిన కేంద్రంగా యశోద ఆసుపత్రులు వీఏ, వీవీ, ఈసీపీఆర్, అవేక్ ఈసీఎంఓతో పాటు బహుళ అవయవ మద్దతు సేవలను అందిస్తున్నాయి. అనుభవజ్ఞులైన ఇంటెన్సివిస్టులు, కార్డియోథొరాసిక్ శస్త్రచికిత్స నిపుణులు, పెర్ఫ్యూషనిస్టులు, అవయవ మార్పిడి వైద్యులు, ప్రత్యేక శిక్షణ పొందిన ఐసీయూ నర్సుల బృందం ఈ సేవలకు మద్దతు అందిస్తోంది. అత్యాధునిక ఐసీయూ సంరక్షణ, కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తులు, ఎముక మజ్జ మార్పిడి సేవలు, నిరంతర మూత్రపిండ ప్రత్యామ్నాయ చికిత్స, అధునాతన యాంత్రిక శ్వాస సహాయక వ్యవస్థలు వంటి సదుపాయాలను ఆసుపత్రి అందిస్తోంది. అవయవ మార్పిడి అవసరమైన లేదా తీవ్రమైన గుండె, శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు ఈసీఎంఓ కీలక ప్రాణాధారంగా నిలుస్తోంది. దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న రోగులను వేగంగా, సురక్షితంగా తరలించేందుకు ఈసీఎంఓ సదుపాయం కలిగిన ప్రత్యేక ఎయిర్ అంబులెన్స్ సేవలను కూడా యశోద ఆసుపత్రులు నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయంగా శిక్షణ పొందిన బహుళ విభాగాల నిపుణుల బృందంతో ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తూ, భారత క్రిటికల్ కేర్ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నామని డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరి కిరణ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలి... రోడ్డు భద్రతపై ఆర్టీఓ పిలుపు...





## స్కూల్ బస్సుల భద్రతపై ఆర్టీఓ ఫోకస్...

## యజమాన్యాలకు కఠిన ఆదేశాలు...

## ఆర్టీఓ సంఘం. వెంకట పుల్లయ్య

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త: జూన్: 03**

ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని భద్రాచలం యూనిట్ అధికారి సంఘం. వెంకట పుల్లయ్య సూచించారు. బుధ వారం స్థానిక స్నేహ గార్డెన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అలాగే కారు, లారీ, స్కూల్ బస్సు డ్రైవర్లు సీటుబెల్ట్ ధరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. "మన కోసం ఇంటి వద్ద కుటుంబ సభ్యులు ఎదురుచూస్తుంటారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఆయన అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల కోసం ఆర్టీఓ కార్యాలయానికి వచ్చే వాహనదారులకు ప్రతిరోజూ ప్రత్యేకంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు త్వరలో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో స్కూల్, కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించిన ఆయన, ఇప్పటికే మణుగూరు యూనిట్ పరిధిలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో సమీక్ష సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు చేసినట్లు వెల్లడించారు.

# వరి ధాన్యం సేకరణకు రైస్ మిల్లర్లకు ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని






జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి తెలిపారు.

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం సేకరణపై రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమన్వయ సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటాచారి మాట్లాడుతూ...జిల్లాలోని ప్రతి మిల్లరు 2 లక్షల 20 వేల బస్తాల ధాన్యాన్ని తీసుకునే విధంగా అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు.
జూన్ 6వ తేదీ వరకు లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి ధాన్యమును మిల్లర్లు సేకరించాలని ఆయన తెలిపారు. జిల్లాలో గల 130 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు మిల్లర్లకు తరలించే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ధాన్యం సేకరణలో ఎలాంటి అశ్రద్ధ చూపకుండా ధాన్యం సేకరణ జరగాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మిల్లుల వద్ద ధాన్యం దించుకోవడంలో జాప్యం అవుతుందని, హమాలీల సంఖ్యను పెంచుకొని సమస్యను అధిగమించాలని ఆయన తెలిపారు.లారీ ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్లు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో చేర్చేందుకు లారీల సంఖ్యను కూడా పెంచుకోవాలని ఆయన సూచించారు.వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన తెలిపారు.వరి కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు, తూనిక, తేమ యంత్రాలు ఉండేవిధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు.వరి ధాన్యం నిల్వల నిమిత్తం అదనంగా మధ్యంతర గోదాములకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల జనరల్ మేనేజర్ అభిషేక్, డీజీఎం ఇర్ఫాన్, సూపరింటెండెంట్ ఇద్రీష్, పౌర సరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా సహకార అధికారి నాగార్జున, డిసిఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ వెంకట్ రామ్ రెడ్డి, అదనపు డిఆర్డిఓ నర్సింలు, డిపిఎం కొమురయ్య, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త, శ్రీధర్ రెడ్డి, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# అడవులు ఉంటేనే భవిష్యత్‌కు భరోసా

## చెట్ల సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ -- గ్రామస్థులకు అటవీ శాఖ అవగాహన

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మాదారం-3లో సదస్సు, ర్యాలీ నిర్వహణ

నీలగిరి వార్త:తాండూర్

బెల్లంపల్లి అటవీక్షేత్రాధికారి సీహెచ్. పూర్ణచందర్ ఆదేశాల మేరకు మాదారం –3 గ్రామపంచాయతీ కార్యాల యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన – – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు చెట్ల ప్రాముఖ్యత, అడవుల పరిరక్షణ అవసరం, వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖ చేపడుతున్న చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అధికారులు మాట్లాడుతూ, పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ అడవుల సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. మనం అడవులను కాపాడితే అవి మనల్ని కాపాడతాయి అనే సందేశాన్ని గ్రామ ప్రజలకు వివరించారు.అనంతరం అటవీ శాఖ అధికారులు, గ్రామస్థులతో కలిసి గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి అడవుల పరిరక్షణ, పర్యావరణ




సంరక్షణపై అవగాహన కల్పించారు. ర్యాలీలో పాల్గొన్న వారు అడవుల రక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, మాదారం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె. గౌరీశంకర్, ఎఫ్‌బీఓ ఎం. రాజమణి, ఎఫ్‌బీఓ గోపీకృష్ణ, అనిమల్ ట్రాకర్ సమ్మయ్యతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్మికుల వెల్ఫేర్ ఫండ్ పేరుతో కోతలు... ఆ సొమ్ము ఎక్కడ ఖర్చవుతోంది...?

## రాజుల సొమ్ము రతనాల పాలు... కార్మికుల సొమ్ము అధికారుల ప్రచారానికే నా...?


## ఆవిర్భావ వేడుకల్లో ఖాళీ కుర్చీలే దర్శనం... కార్మికుల ఆనందాలు ఎక్కడ...?

## గత మూడేళ్లుగా ఒకే కమెడియన్ కు ప్రాధాన్యం ఎందుకు...?

## మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ తీవ్ర విమర్శలు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త జూన్: 03

మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ తీవ్ర విమర్శలు గుప్పించారు. కార్మికుల వెల్ఫేర్ ఫండ్ పేరుతో కోత విధించిన రూ.3.20 లక్షల సొమ్మును కేవలం ప్రచార ఆర్భాటాలకే వినియోగిస్తున్నారని ఆమె ఆరోపించారు. బుధవారం విలేకరులతో మాట్లాడిన దుర్గ, పత్రికల్లో భారీ ప్రకటనలు ఇచ్చి వేడుకలు ఘనంగా జరిపినట్లు చూపించారే తప్ప కార్మికుల భాగస్వామ్యం ఎక్కడా కనిపించలేదన్నారు. “రాజుల సొమ్ము రత్నాల పాలు.. కార్మికుల సొమ్ము అధికారుల ప్రచారానికేనా?” అని ఆమె ప్రశ్నించారు. ప్రధాన ఆరోపణలు: – ఫొటోలకే పరిమితం: – సింగరేణిలోని ఇతర ఏరియాల్లో తెలంగాణ జ్వాల వెలిగించి రన్ కార్యక్రమాలు నిర్వహిస్తే, మణుగూరులో మాత్రం అలాంటివి జరగకుండానే ఫొటోలు తీసి ప్రచారానికి వాడుకున్నారని ఆరోపించారు.– ఖాళీ కుర్చీల ప్రదర్శన: కార్యక్రమ ప్రాంగణంలో ఖాళీ కుర్చీలే ఎక్కువగా కనిపించాయని, కార్మికుల ఆనందాలు ఎక్కడా కనిపించలేదని తెలిపారు.– ఒకే కమెడియన్‌కు ప్రాధాన్యం: భద్రాద్రి స్టేడియంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు గత



మూడేళ్లుగా ఒకే జబర్దస్త్ కమెడియన్/యాంకర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల కొత్తదనం లేకుండా పోయిందన్నారు. “ఆవిర్భావ వేడుకలు అధికారుల వ్యక్తిగత అభిరుచుల కోసమా, కార్మికుల ఆనందాల కోసమా?” అని నిలదీశారు.– పాత్రికేయులకు అవమానం: కవరేజ్‌కు వచ్చిన పాత్రికేయులకు సరైన గ్యాలరీ, సౌకర్యాలు కల్పించకుండా అవమానకరంగా వ్యవహరించారని మండిపడ్డారు.

### నిధుల వినియోగంపై అనుమానాలు:

తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన రూ.3.20 లక్షలతో పాటు కార్మికుల జీతాల నుంచి వెల్ఫేర్ ఫండ్ పేరుతో లక్షల రూపాయలు కోత విధిస్తున్నారని, ఆ నిధులు నిజంగా కార్మికుల సంక్షేమానికే వినియోగిస్తున్నారా లేక కార్యక్రమాల పేరుతో వృథా చేస్తున్నారా అని దుర్గ ప్రశ్నించారు. “తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రజల పండుగ. దానిని కొందరి ప్రచార వేదికగా మార్చడం సరికాదు. కార్మికుల సొమ్ముతో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ఖర్చుల వివరాలను బహిరంగంగా ప్రకటించాలి” అని ఆమె డిమాండ్ చేశారు.

### ఉన్నతాధికారుల దృష్టికి:

మణుగూరులో జరుగుతున్న అవినీతి అక్రమాలపై త్వరలోనే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీ, డైరెక్టర్ పా, పర్సనల్ వెల్ఫేర్ జీఎం దృష్టికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానని పాల్వంచ దుర్గ స్పష్టం చేశారు. ప్రజా సంస్థల్లో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం ఉండాలని ఆమె అన్నారు.

# ఘనంగా మియాపూర్ లో గుర్రం వీరేంద్ర జన్మదిన వేడుకలు..

మియాపూర్ నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ సభ్యులు గుర్రం వీరేంద్ర పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు బాషా, వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, రవి, కమలాకర్ రెడ్డి, పవన్, బాలు, గోపి, సాయి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.




# తాండూర్ మున్సిపల్ కమిషనర్ గా రాకేష్ రెడ్డి బాధ్యతలు

తాండూరు, జూన్ 3 : ప్రజలకు అందుబాటులో ఉంటా

## పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని

తాండూర్ మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూర్ మున్సిపల్ కమిషనర్ గా పి రాకేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ ఛాంబర్ లో ఛార్జిన్ని తీసుకున్నారు. చార్జి తీసుకున్న అనంతరం పి. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సహకారంతో పట్టణ అభివృద్ధి చేపడతారని తెలిపారు. మోడల్ మున్సిపాలిటీగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తానని ఆయన వివరించారు. అనంతరం చైర్మన్ పి. నీరజను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేనేజర్ నరేందర్ రెడ్డి, ఉద్యోగులు, వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది, కమిషనర్ ని సన్మానించారు.




# నందిగామ బైపాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం...

## ఇద్దరు యువకులు మృతి

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం నందిగామ బైపాస్ రోడ్డులోని గాయత్రి మిల్క్ ప్లాంట్ సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టాటా నెక్సాన్ కారు, హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్‌ను ఢీ కొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను రోషన్ కుమార్ (24), కొత్తూర్ పట్టణ నివాసి, బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా, అలాగే పంకజ్ (19), నందిగామ పట్టణంలో నివాసం ఉంటున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇద్దరూ నందిగామ పట్టణంలోని ఎస్‌ఎన్ పాలీ ప్యాక్ కంపెనీలో కార్మికులుగా పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రమాదం అనంతరం కారు డ్రైవర్ ఘటన స్థలం నుంచి పరారైనట్లు తెలిసింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సీహెచ్‌సీ షాద్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు..

